శారదా ఆభరణములు
బంగారుకవరింగ్ చేయబడినవి.
శారదా గాజులు కవరింగ్ వర్క్స్ REGD.

ఆంధ్రపత్రిక

కె. వోర్ గారి ఆయుర్వేది
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

Regd. No. M. 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARARAO సంపుటం 51 సంచిక 239
శుక్రవారం 4-12-1964 ★★★ THE ANDHRA PATRIKA 6 పుటలు : 8 పైసలు

రాజకీయాలకోసం ఆహార సమస్య దుర్వినియోగం: ముఖ్యమంత్రి ఖండన

అవిశ్వాస తీర్మానం ఓటమి: 102 ఓట్లు తేడా

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, డిసెం 3: శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గంపై ప్రతిపక్షాలు సమిష్టిగా ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానము నేడు శాసనసభలో వీగిపోయింది.

అవిశ్వాసతీర్మానానికి అనుకూలముగా 65 మంది, ప్రతికూలముగా 167 గురు ఓటుచేశారు. తీర్మానము వీగిపోగానే కాంగ్రెసు సభ్యులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు.

తీర్మానానికి అనుకూలముగా కమ్యూనిస్టు, స్వతంత్రసేనేతర డెమోక్రటు సభ్యులు ఓటు చేశారు. యునైటెడ్ డెమోక్రటిక్ ప్రంటు సభ్యులు ఓటింగ్ సమయంలో సభలోలేరు. రామిరెడ్డి సభ్యుడుగూడా సభలో లేరు.

కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ వి. శ్రీ కృష్ణ తీర్మానముపై జరిగినచర్చకు సమాధానము ఇచ్చినపిమ్మట సభ మధ్యాహ్నం 4 గంటలకు వాయిదావేయబడింది.

మధ్యాహ్నం సభవారు ఇటీవలరాష్ట్రంలో సంభవించిన వరద బీభత్సాన్ని గూర్చి చర్చిస్తారు.

ఘనమర్యాద

బొంబాయి డిశంబరు 3: ఒక రాజ్యాధిపతి "వాటికన్" (రోమన్ కేథలిక్ మఠపీఠం) చేయగల మర్యాదలలో కల్లా ఘనమైన మర్యాదను పోప్‌పాల్ నేడు భారత రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌కు చేశారు.

రాష్ట్రపతికి పోప్‌పాల్ ఇచ్చిన గౌరవ బహూకృతి చాలా ఘనమైంది. దానిని లాటిన్ భాషలో ది ఎక్స్ట్రా ఆర్డినెం మిరెత అంటే అంటారు. దీన్ని అనువదిస్తే, పోపుపాల్ భారత రాష్ట్రపతిని సర్వదేవతా సైన్యానికి అధిపతి అని అన్నట్లు దీని అర్థం.

అతి మూత్ర రోగులందరికీ ఉచిత సలహా
మూత్రము ద్వారా చక్కెర వెలువడుట "మెల్లిటస్" అతిమూత్రవ్యాధి, (Diabetes Mellitus) అక్కెరలేకుండ తరచుగా మూత్ర విసర్జన జరుగుట "ఇన్‌సిపిడస్" అతి మూత్రవ్యాధి (Diabetes Insipidus) అనబడును. అమిత ఆకలి, దాహము, శరీరమంతా పోట్లు, బరువు తగ్గిపోవుట ఈ వ్యాధి యొక్క ముఖ్య చిహ్నములు. ఇవిగాక, చర్మవ్యాధులు, దురద, మూర్ఛరోగము, శుక్రదోషము జలోపేతమగుట మున్నగునవి గూడ పొడసూపవచ్చును. వీటికి వెంటనే తగుచర్య తీసికొనకున్నచో ధృష్టిమాంద్యము, నిద్రలేమి, కీళ్లవాతము, మానసిక శారీరక క్షీణతయందు అంతర్లీన మున్నగువాటికి దారి తీయ వచ్చును. ఇటువంటి లక్షణములతో బాధపడుచున్న రోగులు, ఇన్‌కెక్షన్లు, కఠిన పథ్యములు, ఉపవాసములు లేకుండ తమ వ్యాధికి శాశ్వత నివారణ పొందుటకు తగిన ఉచిత వైద్యసలహా కొరకు మాకు వ్రాయవచ్చును. మంచిపోస్టు తోడ మాకు వ్రాయండి.
VENUS LABORATORIES (A.P.) P. O. Box No. 587 CALCUTTA-1.

ప్రతిపక్షాల నిరర్థక విమర్శలకు అసెంబ్లీలో బ్రహ్మానందరెడ్డి జవాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిశంబర్ 3:

"దేశములోవున్న ప్రతిపక్షాలకు ఇంకా రాజకీయపరిపక్వములేదు. ఆహారసమస్య మొదలైన అతిముఖ్యమైన విషయాలపై ప్రతిపక్షాలు ప్రదర్శిస్తున్న వైఖరి వారి రాజకీయ అపరిపక్వస్థితికి నిదర్శనము. అభాండాలు, అన్యాయమైన విమర్శలు, అసత్యప్రచారాలద్వారా కాంగ్రెసును, కాంగ్రెసు ప్రభుత్వాలను దెబ్బకొట్టాలనే ప్రయత్నం నిష్ప్రయోజనము" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో మంత్రివర్గముపై ప్రతిపక్షాలవారు సమష్టిగా ప్రతిపాదించిన అవిశ్వాసతీర్మానముపై జరిగిన నాలుగురోజుల చర్చకు జవాబు చెపుతూ తీవ్రముగా హెచ్చరించారు.

ముఖ్యమంత్రి సుదీర్ఘమైన తమ ప్రసంగములో ఆహార సమస్యను ప్రతిపక్షాలవారు ఏవిధముగా రాజకీయప్రయోజనాలకోసము వినియోగించుకొని దేశానికి, సాధారణ ప్రజానీకానికి వాటిల్ల జేసిన అష్టకష్టాలను అతి నిశితముగా దుయ్యబట్టారు. ప్రతిపక్షాల 'బంద్' కార్యక్రమాలు, ఆందోళనలు ఆహారసమస్యను విషమింపజేయడానికి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడానికే దోహదము ఇచ్చాయని ఆయన ఖండించారు.

ఆంధ్రప్రదేశ్ నేడు ప్రత్యేక ఆహారమండలముగా చేయబడిందని, అందువల్ల ఆహారధాన్యాల ధరలను అదుపులోపుంచడము ఇప్పుడు ప్రభుత్వానికి సాధ్యమైన విషయమని ముఖ్యమంత్రి అన్నారు. ఇకనుండి ఆంధ్రప్రదేశ్ నుండి ఇతర రాష్ట్రాలకు జరిగే బియ్యం ఎగుమతులన్నీ ప్రభుత్వపరముగానే జరుగుతాయనీ, రాష్ట్రంలోపల వివిధజిల్లాలమధ్య ఆహారధాన్యాల రవాణాపైవున్న నిర్బంధాలు తొలగించబడినాయనీ, ఆహారధాన్యాల ధరలు సక్రమంగా అమలు జరగడానికి, రాష్ట్రంనుండి వెలువలకు దొంగరవాణాలు నిరోధించడానికి ప్రభుత్వము 25 చెక్‌పోస్టులు, 8 సంచారదళాలుహర్షధ్వానాలు గావించారు. సభలో నేడు పాజిటివ్ సభ్యులసంఖ్య మామూలుకంటే ఎక్కువగావుంది. ప్రేక్షకుల గ్యాలరీలు కూడా నిండుగా వున్నాయి. కారుప్రమాదమునుండి కోలుకొంటున్న విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజుతోసహా చాలామంది మంత్రులుగూడా సభలో వున్నారు. పరిషత్ సమావేశము జరుగుతున్నందున అక్కడకు విధిగా వెళ్ళవలసిన మంత్రులు మినహా మిగిలిన వారు శాసనసభలోనే ముఖ్యమంత్రి ప్రసంగసమయంలో వున్నారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానములో వున్నారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగములో ఇలా అన్నారు: "అవిశ్వాస తీర్మానముఅంటూ ఏదోఒక తీర్మానాన్ని ప్రతిపక్షాలవారు ఈ సభలో తీసుకొనివచ్చారు. ఇది ఎంత పేలవముగా వుందో ఈ తీర్మానము ముఖం చూస్తేనే తెలుస్తుంది. తీర్మానము ప్రతిపాదించేటప్పుడు ప్రతిపక్షనాయకులు చేసిన ఉపోద్ఘాతముగాని, చర్చలో చేయబడ్డ సభ్యుల ప్రసంగాలుగాని గమనించితే ఇదేదో "విపరీతం చేసే విమర్శల జాబితా" వలె వున్నదిగాని ఈ తీర్మానానికి అవిశ్వాస తీర్మానమని అనిపించుకునే అర్హత లేనేలేదు. ఈ తీర్మానము వచ్చినప్పుడు మాకు ఆశ్చర్యమూ కలుగలేదు. విచారముకూడా కలుగలేదు. కారణమేమంటే మనందరికీ తెలిసిందే. మహానాయకుడు జవహర్‌లాల్ నెహ్రూ చనిపోయిన కొద్ది మాసాలకే శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఎధావిధముగా ఇంకా సరిగా కూర్చున్నారో లేదో ప్రతిపక్షాలవారు ఆయన మంత్రివర్గముపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని తీసుకొనివచ్చారు. దీనినిబట్టి తెలుస్తున్నది ఏమిటి? ఏదోకొన్ని ఏర్పాటాలను నిమర్శించాలనే ఉద్దేశ్యంతోగాక రాజకీయకారణాల (పోట్లాటలమధ్యన) ఇది జరిగినదనేది సుస్పష్టము. ఒక్క కేంద్ర మంత్రివర్గము పైనేకాదు. మహారాష్ట్ర, మద్రాస్ మొదలైన రాష్ట్రాల మంత్రివర్గాలపైనగూడా ఏమన్నారు.

సర్వమానవ సౌభాగ్యానికి ప్రజల సమైక్య కృషి

క్రైస్తవేతర మతాలవారితో ప్రసంగంలో పోప్ ఉద్బోధ

బొంబాయి, డిశంబరు 3:

సర్వమానవ భావిసౌభాగ్యంకోసం సకలమతాలవారూ సమైక్యమై కృషిచేయాలని పోప్ 6-వ పాల్ నేడు క్రైస్తవేతర మతాలవారిని ఉద్దేశించి మాట్లాడుతూ అన్నారు.

అఖిలభారత విధానము ప్రకారము జరుగుతున్న కార్యక్రమమునేది తేటతెల్లమవుతుంది."

ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ఇక్కడ ఎందుకు ప్రతిపాదించాయో అందుకు దారితీసిన పరిస్థితులు ఏమిటో వివరిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు. "ఈ సందర్భములో నేను ఖచ్చితముగా ఒక విషయాన్ని మనని చేయాలని అనుకుంటున్నాను. ఈతీర్మానము ప్రతిపాదించడానికి కారణాలను అర్థము చేసుకోవాలంటే మనము కొంచెము ఇతః పూర్వపరిస్థితిని సమీక్షించుకోవలసి వుంటుంది. మీకు కమ్యూనిస్టుపార్టీ రెండు ముక్కలైంది. నా ఉద్దేశ్యములో ఇది దురదృష్టకరమైన విషయమే. ఈ సంఘటన మాకేమీ సంతోషదాయకమైనదిగాదు. దేశము మొత్తము ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నేను ఈమాటలు అంటున్నాను.

కమ్యూనిస్టుపార్టీలో చీలికలు తరువాత ఆ పార్టీ సమావేశాలలో నేడికన్నా నుండి వారి నాయకులు ఇచ్చిన, ఇస్తున్న ప్రసంగాలను మనము చూస్తూనే వున్నాము. అతివాదులు, మితవాదులకు సంస్కరణవాదు (రివిజినిస్టులు) వాంటున్నారు. మితవాదులు బూర్జువా కాంగ్రెసుపార్టీకి మద్దతు ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు.

వివిధ మతాలవారు పోప్‌ను యూకరిస్టిక్ కాంగ్రెస్ కార్యాలయంలో సందర్శించారు. పోప్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ తన ప్రజల జీవనస్థాయిని పెంపొందించటానికి భారతదేశం చేస్తున్నకృషిని దారిద్ర్యం, ఆకలి, ఆనారోగ్యాలపై ప్రపంచమంతటా జరుగుతున్న పోరాటంలో పోల్చారు. మేలితరమైన, సుఖతరమైన ప్రపంచాన్ని సృష్టించేందుకు జరుగుతున్న ఈ కృషిలో మనం అభిదరణ మనము ప్రతిపాదించడానికి కారణాలను అర్థము చేసుకోవాలంటే మనము కొంచెము ఇతః పూర్వపరిస్థితిని సమీక్షించుకోవలసి వుంటుంది. మీకు కమ్యూనిస్టుపార్టీ రెండు ముక్కలైంది. నా ఉద్దేశ్యములో ఇది దురదృష్టకరమైన విషయమే. ఈ సంఘటన మాకేమీ సంతోషదాయకమైనదిగాదు. దేశము మొత్తము ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని నేను ఈమాటలు అంటున్నాను.

ఏనుక్రీస్తుకు ఎంతో కాలముందే హిందూమత గ్రంథులలో 'అసతోమా సద్గమయా. తమసోమా జ్యోతిర్గమయా మృత్యోర్మా అమృతం గమయా' అనే భగవత్ప్రార్థన కలదని ఉదహరిస్తూ అది ఎల్లకాలంలో ఎల్లరూ చేయవలసిన దైవప్రార్థనే అని ఆయన అన్నారు.

రెండుసార్లు 'జైహింద్' అనటంతో వాటికన్ ఈ ప్రసంగాన్ని ముగించారు.

కాథలిక్కులు కాని క్రయిస్తవ మతబృందాల ప్రతినిధులుకూడా నేడు పోప్‌ను సందర్శించారు. క్రయిస్తవ మతబృందాలన్నీ ఏకం కావాలనీ, ఈ విభేదాలు నశించినప్పుడే 'అందరూ ఒక్కటే' అన్న ఏనుక్రీస్తు మాటలజమవుతుందనీ పోప్ అన్నారు. ఐక్యతకోసం కాథలిక్ చేస్తున్న కృషిని ఆయన ప్రస్తావించారు.

ఓడియన్-(వి.కండిషన్డ్) మద్రాస్
రోజూ 3-30, 6-30, 9-30 గం.లకు
అందరు చూడవచ్చును.
శశి కపూర్ || లీలా నాయుడు || దుర్గా ఖోటే
An intriguing look at Love!
The Householder
(English Version)

3 వ వారం సెలెక్ట్ - మద్రాసు
రోజు మ॥2-45,సా॥6-15,రా॥9-45
ప్రఖ్యాత మొఘల్ రాజ కుమారి జీవిత చరిత్ర చిత్రీకరించు మహత్తర చలనచిత్రం
JAHAN ARA
(జహనారా) (ఈస్ట్‌మన్‌కలర్)
మాలాసిన్హా, ధరమ్‌భూషణ్, పృథ్వీరాజ్, శశికళ, ఓంప్రకాశ్, మినూముంతాజ్
సంగీతం: మదన్‌మోహన్
6-12-64 ఆదివారం ఉ॥ 10గం॥లకు
ఇద్దరు మిత్రులు (తెలుగు)
ఏ. నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి.

క్రీడారంగం

ఉస్మానియాకు దక్షిణ మండల ఛాంపియన్‌షిప్

భారత అంతర్విశ్వవిద్యాలయాల బాస్కెట్ బాల్ పైనల్లో పంజాబ్‌తో పోటీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విశాఖపట్నం, డిసెంబరు 3: అంతర్విశ్వవిద్యాలయాల దక్షిణమండల బాస్కెట్ బాల్ టూర్నమెంట్ పైనల్‌లో నిన్న సాయంత్రం ఉస్మానియా, మదరాసును 35-29 పాయింట్లతో ఓడించి ఛాంపియన్‌షిప్ సాధించింది.

ఉస్మానియా యిప్పుడు, అఖిలభారత పైనల్‌లో పంజాబుతో ఆడుతుంది. ఈపోటీ శుక్రవారంనాడు జరుగుతుంది.

ఉస్మానియా జట్టులో ప్రభాకరరావు 15 రమణరావు 10, వసంతకుమార్ 6, మహేంద్రకుమార్ 2, వాగభూషణం 2 పాయింట్లు సాధించగా మదరాసుకు ముఖ్యులుగా జగన్నాథన్ 11, రామనాథన్ 7, పి. రాయన్ 6, పాయింట్లు చేకూర్చారు.

ఇరాన్‌కు రెండవగెలుపు:

కొలంబో, డిశంబరు 2: ఇక్కడ జరుగుతున్న క్వాడ్రాంగులర్ బాస్కెట్‌బాల్ టూర్నమెంటులో, ఇరాన్, సింహళాన్ని 96-63 పాయింట్లతో ఓడించింది.

ఇరాన్‌జట్టు కెప్టెన్ మహతబాని 38 పాయింట్లు కైవసం చేసుకున్నారు.

ఫెస్టివల్ క్రికెట్

కలకత్తా, డిశం 2: ఇక్కడి ఈడెన్‌గార్డెన్స్ వద్ద కామన్వెల్త్ XI వర్సస్ బెంగాల్ ముఖ్యమంత్రి జట్టుకుమధ్య జరుగుతున్న అయిదు రోజుల ఫెస్టివల్ క్రికెట్ పోటీలో నేడు మొదటిరోజు ఆట ఆలస్యానికు కామన్వెల్త్ జట్టు వస్త్రంలేకుండా అయిదు వరుసలు చేసింది.

ఇంతకుముందు వర్సస్ బెంగాల్ ముఖ్యమంత్రి జట్టు, 339 వరుసలకు ఆలవుటు అయినారు. దురాని, బోర్డెలు 214 పరుగులు సాధించారు.

కావలెను
ఈ క్రిందిఊళ్ళలో ఆంధ్రపత్రిక, పవిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్‌వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
ధూళిపూడి	గుంటూరు
పుల్లంపేట	కడప
కోలార్	కోలార్ (మైసూరు రాష్ట్రం)

మేనేజరు.
ఆంధ్రపత్రిక.

రిజిస్టర్డు చితకూట కొండమూలిక
19-12-64 పూర్ణిమనాడు పాలపాయువం (క్షీరంతో)తీసికుంటేఉబ్బసం,రొమ్ముపడేశం, దగ్గు, పూపిరాడకపోవటం మొదలైన వనినివారణ మగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
Manager, Shri Mahatma Nagababa, Ayurvedashram, P.O. Chitrakot, U.P.

డబ్బు - డబ్బు - డబ్బు
మీ తీరిక కాలంలో వెలకు రు. 300 లు అతి సులువుగా సంపాదించవచ్చు.
ఉచిత వివరాలకు వ్రాయండి:
దేశసేవ ప్రచురణలు,
ఏలూరు (ఆంధ్ర)
—SWASTIK



18 వేల టన్నుల అమెరికన్ విధ్వంసకనౌక "లిట్జీ" నవంబరు 27 న మద్రాస్‌వచ్చి నాలుగురోజులు వుంది. మద్రాస్‌లో వుండగా ఈ నౌకలాలుకు ఉద్యోగులు సిబ్బంది నగరములోని దేవాలయాలను సందర్శించారు. వారిలో కొందరు మైలాపూర్ కపాలీశ్వర దేవాలయాన్ని సందర్శించి విగ్రహాలను చూస్తున్నారు. ఈ సందర్శనమును భారత అతిథ్యసంఘంవారు ఏర్పాటుచేశారు.

సమితి సమస్యలు

థాంట్‌తో స్వరణ్‌సింగ్ మంతనాలు

ఐక్యరాజ్యసమితి, డిశంబర్ 2: భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నిన్న సమితి కార్యదర్శి శ్రీ థాంట్‌ను కలుసుకొని ఆయనతో సమితి ఎదుర్కొంటున్న ఆర్థిక, రాజకీయ సమస్యలనుగూర్చి చర్చించారు.

సమితి పర్యవేక్షణలో రష్యా-అమెరికా తగాదా పైకిఉబకకుండా చేసినందుకుగాను శ్రీ స్వరన్ సమితి కార్యదర్శిని అభినందించారు.

ఈ సందర్భంలో భారత విదేశాంగమంత్రి, సమితి కార్యదర్శితో ఈ సమస్యనుగూర్చి, దాని పరిష్కార మార్గాలను గూర్చి ఆ మూలాగ్రం చర్చించినట్లు తెలుస్తున్నది.

వర్దార్ స్వరన్‌సింగ్ నిన్న కెనడా విదేశాంగమంత్రి శ్రీ పాల్‌మార్టిన్‌ను కూడా కలుసుకొన్నారు. అమెరికా విదేశాంగమంత్రి శ్రీ రస్క్‌ను కలుసుకోవాలనుకుంటున్నారు.

సమితి సర్వప్రతినిధిబృందానికి శ్రీ స్వరన్ సింగ్ డిశంబర్ 14 న మాట్లాడవచ్చునని తెలుస్తున్నది.

పోప్ రాక సందర్భంలో ట్రక్కు ప్రమాదం

ఒక ప్రెస్ ఫోటో గ్రాఫర్ మరణం

బొంబాయి, డిశంబర్ 3: పోప్ రాక సందర్భంలో త్రొక్కిడిలో నిన్న ఒక ట్రక్కు ప్రమాదం సంభవించింది. అందులో నల్గురు ప్రెస్ ఫోటో గ్రాఫర్లు క్షతగాత్రులైనారు. వారిలో ఒకరు-శ్రీ శ్యామ్ కాలింజర్ వేటి ఉదయం వావావటి ఆస్పత్రిలో మరణించారు.

'ఆసియా మాగజైన్' తరఫున పోప్ రాకను ఇతను ఫొటోగ్రహణం చేస్తున్నారు. ప్రమాదానికి గురిఅయినాడు. స్పృహ తప్పి పడిపోయాడు. అట్లాగే అయన్ను నిన్న ఆస్పత్రిలో చేర్చారు. ఆ స్థితిలోనే ఆయన నేటిఉదయం మరణించారు.

ఈ ట్రక్కులో ఫొటోగ్రాఫరులు వున్నారు. అది రైల్వే లైనుక్రిందుగా ఒక "సబ్ వే" గుండా పోతూ వుండగా, ఆ 'సబ్ వే' పైభాగం వల్లురు ఫోటోగ్రాఫర్లకు కొట్టుకుంది. వారితలలకు బలమైన దెబ్బలు తగిలాయి. ఇట్లా 'గాయపడిన వారిలో శ్రీ జర్మన్ ఫోటోగ్రాఫర్ కూడా వున్నారు. మిగిలినవారిలో ఇద్దరు భారతీయులు. ఒక ఆతను హాంకాంగ్‌నుంచి వచ్చాడు. జర్మన్ ఫోటోగ్రాఫరును "ఫ్రీ కాండే" ఆస్పత్రిలో చేర్చారు. అతనివరిస్థితి మేలుగా వుంది.

బొంబాయికి రాష్ట్రపతి ఆగమనం

బొంబాయి, డిశంబరు 3: రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఢిల్లీనుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడకు చేరుకున్నారు. ఆయన విమానం ఇక్కడికి మధ్యాహ్నం 11 గంటలకు వచ్చింది.

విమానాశ్రయంలో రాష్ట్రపతికి మహారాష్ట్రగవర్నర్ డా॥ వరియన్, ముఖ్యమంత్రి శ్రీ నాయక్, గోవా ముఖ్యమంత్రి బందోడ్కర్, రాష్ట్ర హోంమంత్రి శ్రీ డి. వి. దేశాయ్, మహారాష్ట్ర శాసనసభాధ్యక్షుడు శ్రీ వి. ఎస్. సాగే, ఇంకా ఇతర మంత్రులు, ఉన్నతోద్యోగులు స్వాగతం ఇచ్చారు.

కాశ్మీర్‌లో సమితి పరిశీలకులు

ఐక్యరాజ్యసమితి, డిశంబర్, 3: కాశ్మీర్‌లో సమితి పరిశీలకుల సంఖ్యను పెంచాలన్న కార్యదర్శి శ్రీ థాంట్ ప్రతిపాదనకు సర్వప్రతినిధి సభ సలహాసంఘం ఆమోదించింది.

మోహన్‌బగన్ ఫుట్‌బాల్ పై హంగరీజట్టు విజయం

న్యూఢిల్లీ, డిశం 2: ఇక్కడ జరిగిన ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ పోటీలో హంగరీకి చెందిన తాతాబన్యాజట్టు. మోహన్‌బగన్‌ను 2-0 గోలులతో ఓడించింది.

కర్నూలుజిల్లాలో కలరా: ఆరోగ్య సిబ్బంది కొఱత

తిండిగింజలులేక 'బొద్దెఆకు' తింటున్న పైనం: జిల్లా పరిషత్ సమావేశంలో విమర్శ

కర్నూలు, డిసెంబర్ 3:

కర్నూలుజిల్లాలో గత 5 మాసాలుగావుంటున్న కలరా వ్యాధిని నివారించుటకు జిల్లా ఆరోగ్య, వైద్యశాఖాధికారులు శ్రద్ధవహించలేదని జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. విజయభాస్కర రెడ్డి అన్నారు.

మొన్న జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ, మద్దికెర సంఘటన జరిగినతర్వాతకూడా జిల్లాలో కలరావ్యాధి-మార్కాపురంలో-వున్నదంటే చాలా శోచనీయంగావున్నదని, జిల్లా వైద్యశాఖాధికారితో చర్చించినప్పుడు ఆరోగ్యసిబ్బంది కావాలని ఆయన కోరలేదని శ్రీ విజయభాస్కరరెడ్డి అన్నారు. జిల్లాలో కలరావ్యాధి నివారణకుగట్టి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ రఘునాథ రాజు మాట్లాడుతూ, కలరావ్యాధి జిల్లాది జిల్లానుండి వ్యాపించినదని, కర్నూలు జిల్లా జనాభా 19 లక్షలని, అయితే జిల్లాలో హెల్త్ ఇన్స్పెక్టర్లు, వాక్సినేటర్లు మొత్తం 75 మంది వున్నారని, రోజుకు ఒక్కొక్కరు 100 మందికిఇంజక్షన్‌లు వేసిన జిల్లాలోని వజలకందరికి ఇంజక్షన్‌లువేయడానికి దాదాపు 8మాసాలు పడుతుందని, అయితే కలరామందు 6 వేలు మాత్రమే సరఫరా స్తుందని, గనుక తిరిగి ఇంజక్షన్‌లు వేయవలసివస్తుందని విశదం చేశారు.

శ్రీపూల సుబ్బయ్య మాట్లాడుతూ, మార్కాపురం, దోర్నాల, దూపాడు గ్రామాలలో కలరావ్యాధి వున్నదని, వ్యాధి నివారణకుగట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా జరిగిన చర్చలో శ్రీ బి. వి. శేషారెడ్డి, శ్రీ కె. వెంకటశెట్టిగార్లు పాల్గొన్నారు.

జిల్లాలో ఆహారధాన్యాల కొఱతలేకుండా జిల్లాకలెక్టరు అప్పటికప్పుడే చర్యలు తీసుకుంటున్నారని శ్రీ కె. విజయభాస్కరరెడ్డి చెప్పగా, కోవెలకుంట్లలో ప్రజలు బొద్దె ఆకు తింటున్నారని బెన్నివారపుపేట సమితి అధ్యక్షుడు శ్రీ సి. వెంకయ్య అన్నారు. గ్రామాలకుకూడ బియ్యం సరఫరా చేయాలని ఆయన అన్నారు.

అంతట జిల్లాకలెక్టరు శ్రీ ఎస్.ఎ. కాదర్ జవాబిస్తూ, ముఖ్యంగా పట్టణాలలోనే ధాన్యాల కొఱత కలదని, పట్టణాలకంటే గ్రామాలలో ఆహారధాన్యాల కొఱత అంతగా వుందదని, ఆహారధాన్యాల సరఫరా కేవలం పట్టణ ప్రజలకే పరిమితంచబడినదని చెప్పారు. శ్రీ బి. సూర్యనారాయణమూర్తి (జిల్లా సమ్మేళన అధికారి) జిల్లాలోని ఆహార పరిస్థితిని వివరించారు.

ప్రపంచశాంతికి నెహ్రూ కృషి

పోప్ ప్రశంస

బొంబాయి, డిశంబరు 2: ప్రపంచ శాంతికోసం శ్రీ నెహ్రూ సాగించివున్న కృషిని, రాజకీయవేత్తగా ఆయన నడవడికను తాను ఎంతో ఆసక్తితో అనుసరిస్తూ వచ్చి వున్న సంగతిని పోప్‌పాల్ నేడు శ్రీమతి ఇందిరాగాంధీకి తెలియజేశారు.

నేడు 'పోప్'ను దర్శించినవారిలో శ్రీమతి గాంధీకూడా వున్నారు. ఆ తర్వాత ఆ మెకు ప్రత్యేక విలేఖరులతో మాట్లాడుతూ ఆయన వచ్చిన అందరితో చాలాసేపు శ్రీ నెహ్రూను గురించి, ఆయన మనకార్యాలను గురించి మాట్లాడారని చెప్పాడిదేశారు.

పోప్ నేడు దాదాపు ఒక అరగంటపాటు భారతవాసులకు దర్శనం ఇచ్చారు. ఆ సందర్భంగా ఆయన శ్రీమతి గాంధీతో శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌తో ప్రత్యేకంగా మాట్లాడ్డానికి వ్యవధి కల్పించుకున్నారు.

విశ్వవిద్యాలయ జట్టుకు గయక్వాడ్ నాయకత్వం

మదరాసు, డిశం 3: డిశంబర్ 5, 6, 7 తేదీలలో యిక్కడి చేపాక్‌పద్ద సింహళంతో ఆడనున్న ఐక్యవిశ్వవిద్యాలయాల క్రికెట్ జట్టును బరోడా విశ్వవిద్యాలయానికి చెందిన ఎస్. పి. గయక్వాడ్ నాయకత్వం వహిస్తారు.

సింహళజట్టు ఆగమనం

మదరాసు, డిశంబరు 4: భారత ఐక్యవిశ్వవిద్యాలయాల క్రికెట్ జట్టుతో ఆడేనిమిత్తం 14 మంది ఆటగాళ్ళుగలసింహళ జట్టు నిన్న సాయంత్రం యిక్కడికి చేరుకున్నది. సింహళజట్టు కెప్టెన్ టిస్సేరా మరో యిద్దరు ఆటగాళ్లు తరువాతవస్తారు.

న్యూయార్క్ వస్తుమార్కెట్

న్యూయార్కు, డిశంబర్ 2: మార్చి వాయిదా ధరలు నేడు ఇలా వున్నవి:

ప్రారంభం ధర	31.88
ముగింపు ధర	31.89

మద్రాసు వార్తలు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

మద్రాసు, డిసెంబరు 2: శ్రీ టి. ఎ. వర్గీస్ ఐ. సి. ఎస్ నేడు మద్రాసుప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యత తీసుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా నియుక్తులయ్యే వరకు 1950 నుంచి ఆర్థికశాఖ కార్యదర్శిగా వుంటున్నారు.

పంచదారకోటా కోత రద్దు

మద్రాస్, డిసెంబరు 2: కేంద్రప్రభుత్వము మద్రాసు రాష్ట్రానికు ఇచ్చే పంచదార కోటాలో 5% కోతను తీసివేశారు. ఈ నెలమండి పూర్తికోటా వెలకు 11 వేల టన్నులు లభిస్తుంది.

ఎలెక్ట్రిక్ రైలుఇంజనులు

మద్రాస్, డిసెంబరు 2: జపాన్‌నుండి మొదటిజట్టు రెండు ఎలెక్ట్రిక్‌రైలు ఇంజనులు ఇవాళ "స్టేట్‌ఆఫ్‌భారత్" ఓడలో మద్రాస్‌రేవులో దిగాయి. ఇవి తాంబరం-విల్లుపురం మార్గంలో వాడకము నిమిత్తము తెప్పించుచున్న 18 ఇంజనులలో చేరి వున్నాయి.

విక్రయం పన్నుద్వారా రు4కోట్లు అదనపుఆదాయం

మద్రాస్, డిసెంబరు 2: వర్తమాన ఆర్థిక సంవత్సరంలో విక్రయం పన్నుద్వారా అదనము రు 4 కోట్లు ఆదాయంరాగలదని ఆశిస్తున్నారు. 1964-65 లో రు 30.05 కోట్లు ఆదాయం అంచనా వేయబడింది.

ఉపసంఘాల రద్దు: వరంగల్ పురపాలక సంఘం తీర్మానం

(సొంతం విలేకరి)

వరంగల్, డిశంబరు 2: గత మున్సిపల్ ఎన్నికల అనంతరం మాజీ అధ్యక్షుని పదవీ కాలంలో ఏర్పాటు చేయబడిన ఉప సంఘాల నన్నిటిని రద్దు చేసేందుకు వరంగల్ పురపాలక సంఘ సమావేశము మొన్న తీర్మానించినది.

సమావేశానికి శ్రీ బి. రెడ్డి బాబయ్య అధ్యక్షత వహించారు. అధ్యక్షుడు ప్రతిపాదించిన పై తీర్మానానికి అనుకూలంగా 16 వోట్లు, ప్రతికూలంగా 9 వోట్లు వచ్చాయి.

పాక్షికమైన ప్రాతినిధ్యంతో ఏర్పాటు చేయబడినవన్న కారణంగా ఈ ఉప సంఘాల నన్నిటిని రద్దు చేయు తీర్మానించినట్లు తెలుస్తున్నది.

నూతన ఉప సంఘాలను ఏర్పాటుచేసే నిమిత్తము శ్రీయుతులు ఎ. సత్యనారాయణ రావు (మున్సిపలు వైస్ ప్రెసిడెంటు) జి. సత్యనారాయణ, డా. టి. ఎస్. మూర్తి, కె. విఠల్‌రావు, మామర్ల లింగయ్యగార్లతో ఒక ఉప సంఘం ఏర్పాటు చేయబడినది. నూతన ఉపసంఘాలలో చేసివరకోసం వారిని ఈ ఉపసంఘం నామినేట్ చేస్తుంది. వారి పేర్లు సిఫారసు చేస్తుంది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శనివారం, డిశంబర్ 5

హైదరాబాద్-ఏ
(405.4 మీటర్లు)

ఉ. 6-30 మంగళహారతి 6-45 (వెలుగు వాడనుండి రికార్డు) 7-15 పదకీర్తనం 7-30 ఎస్. బాలాక్షరర్. వీణ 7-45 ఖయ్యారీ నాట్ 8-15 విజయవాడవారి. మ. 11-45 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-15 బి వెలె 12-30 కార్మికుల కార్మికమము 1-00 (విజయవాడనుండి రికార్డు) 1-30 స్వరపల్లవి 2-00 గీతా రాయ్ 2-20 చవాల్ నవాల్ 3-00 కన్నడం శ్రోతంకు 3-15 మరాటీ శ్రోతలకు 3-30 బాలానందం.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 బి వెలె 7-30 చిత్రసీమ 7-45 (విజయవాడనుండి రికార్డు) 8-00 బి వెలె 8-20 (వసంగం (ఉర్దూ) 11-05 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప
(265.5 మీటర్లు)

విశాఖపట్నం
(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ. 6-30 ఎ వెలె 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ వెలె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ. 11-45 కె. ఎస్. ఆర్. బాలకృష్ణ శాస్త్రి 12-30 ఎ వెలె 2-01 వాద్య కదంబం 2-10 లలిత సంగీతం: ఎస్. లక్ష్మీనరసింహారావు 2-30 నుండి సావిత్రీదేవి 3-30 ఎ వెలె.

(60.12 మీటర్లు)

సా. 6-00 ఎ వెలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ వెలె 8-00 కె. ఎస్. ఆర్. బాలకృష్ణ శాస్త్రి 8-45 ఎ వెలె 9-15 జానపద గేయాలు 9-30 ఎ వెలె 11-05 ప్రసార సమాప్తి.

విజయవాడ
(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 బ్రాహ్మీ యం 6-45 భక్తిరంజని: 7-15 సంగీత పాఠం 7-30 వార్తల అనుబంధం 8-15 ప్రాణాలి 8-30 బి. కె. గోవిందరావు. మ॥ 12-30 (వెలుగువాడనుండి రికార్డు) 1-00 రేడియో కళాకారుల 2-00 జాన్పుల్లు.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-30 (నవంగం టి. కోదండరామయ్య 7-45 తదుపరి కొన్ని భజనలు-నాటకం 8-00 క్విజ్ 8-45 లలిత సంగీతం 11-05 ప్రసారసమాప్తి.

మద్రాస్-ఎ
(416.7 మీటర్లు)

ఉ. 6-45 మంగళవారం 7-00 తుది ప్రాదల్‌గర్ 7-30 విశాఖపురం సత్యనారాయణ: క్లారినెట్ 8-00 మధురగీతం.

(416.7 మీటర్లు)

మ. 1-00 కదంబం 1-30 గాన మంజరి 1-50 గీతమంజరి 2-10 వాద్యగోష్ఠి 2-25 మీనాక్షి రామకృష్ణన్.

(416.7 మీటర్లు)

సా. 5-30 ఆర్. శకుంతల 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-20 పేలం డి. వెల్లాం అయ్యంగార్ 8-45 వాద్య సంగీతం 9-00 చిత్రగానం 11-05 ప్రసార సమాప్తి.

మద్రాస్-బి
(211.3, 60.98 మీ)

ఉ. 6-45 ఎ వెలె 7-15 సుప్రభాతం 7-30 శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం.

(211.3, 41.90 మీ)

మ. 1-00 ఎ వెలె 1-40 గీతమంజరి 3-30 ముత్తుక్కువియల్.

(211.3, 60.98 మీటర్లు)

సా. 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వెలె 6-35 విశాఖపురం సత్యనారాయణ: క్లారినెట్ 7-15 సంగీతమాల 7-30 (తిరుచ్చిమండి రికార్డు) 8-30 ఆర్. శకుంతల 9-45 పాశ్చాత్య సంగీతం 11-05 ప్రసారసమాప్తి.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాదు, డిశంబరు 3: ఈవారం అమావాస్య అయినందువలన మార్కెటుకు సెలవు.

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, డిశంబర్ 3:

వెండి కిలోగ్రాం	రు. 265.00
వెండి చిల్లరధర 10 గ్రాములకు	రు. 2.68

వేరుశనగ నూనె
మద్రాస గిడ్డంగివద్ద చిల్లరగా
100 కిలోగ్రాములకు రెటి
రు. 229-00

వేరుశనగకాయలు
80 కిలోగ్రాం

బోల్డు సుపీరియర్	
కోడ్ వెలాటి	రు. 89.00

ఆముదం
(100 కిలోగ్రాం)

తిరువత్తూరు	రు. 200.00

కొబ్బరినూనె
(16.5 కిలోగ్రాం)

క్విలన్ యం. యస్.	రు. 52.50
ఆలోన్	రు. 51.50
రాజా	రు. 51.50

వేరుశెనగ పిండి
(—)72కిలోగ్రాముల బస్తా రు. 33.25

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, డిశంబరు 2:

భారత యూనిట్ ట్రస్ట్ యూనిట్‌ల అమ్మకపు కొనుగోలు ధరలు యూనిట్ ఒకటికి వరుసగా రు. 10-50, రు. 10-00 లు. రేపుగూడా యివే ధరలు ఉంటాయి.

రైల్వే రాకపోకలు

(సెంట్రల్)

	ఐ. వె	వె. వె
హావుర ఎక్స్‌ప్రెస్	8-40	16-40
హావుర మెయిల్	20-15	5-55
జి. టి. ఎక్స్‌ప్రెస్	12-00	14-10
ఢిల్లీ జనతాఎక్స్‌ప్రెస్	16-20	15-55
బొంబాయి మెయిల్	21-20	5-25
బొంబాయి ఎక్స్‌ప్రెస్	9-00	18-05
బెంగుళూరుమెయిల్	21-05	5-40
బెంగుళూరుఎక్స్‌ప్రెస్	12-30	19-00
మెంగుళూరుమెయిల్	18-20	7-40
కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్	19-30	8-05
నీలగిరి ఎక్స్‌ప్రెస్	20-05	7-00
మ్యాడిల్లీ ఎయిర్‌కండిషన్ 1 సబర్బన్ ఎక్స్‌ప్రెస్	16-00	10-55
బృందావన్‌ఎక్స్‌ప్రెస్	8-00	13-40
జలార్‌పేటఎక్స్‌ప్రెస్	16-30	10-00
బొంబాయి, జనతా ఎక్స్‌ప్రెస్	13-45	14-25
వాల్తేరు పాసింజరు	18-35	14-45
విజయవాడ పార్సెల్ పాసింజరు	23-30	4-25
రాయచూర్ పాసింజరు	9-15	17-05
కోయంబత్తూరు పార్సెల్ పాసింజరు	21-00	6-10
బెంగుళూరు పాసింజరు	6-10	20-45
జలార్‌పేట పాసింజరు	11-30	13-50
రేణిగుంట పాసింజరు	17-00	9.35
ఆర్కోణం పాసింజరు	17-45	—
గూడూరు పాసింజరు (వయా ఆర్కోణం)	—	22-00
గూడూరు పాసింజరు	7-05	21-25

(ఎగ్మూర్)

మెయిన్ లైన్:—	ఐ. వె	వె. వె
ధనుష్కోడి బోట్ మెయిల్	19-10	8-10
త్రివేండ్రం పాసిం.	21-15	6-00
టెంకాశి పాసింజరు	7-30	20-45
మధుర పార్సెల్ పాసి	21-45	5-20
మయూరం పాసిం	15-35	—
విల్లుపురం పాసిం.	—	11-50
మధుర జనతా ఎక్స్	15-00	7-00
కార్డులైన్:—		
తిరునెల్వేలి ఎక్స్‌ప్రెస్	18-45	8-50
త్రివేండ్రం ఎక్స్	19-40	7-25
ట్యూటికారన్	20-50	6-35
ధనుష్కోడి పాసిం	10-00	16-30

(బీచ్)

కాంచీపురం పాసిం	17-33	9-57
కాంచీపురం పాసిం	17-50	9-26
తాంబరం పాసింజరు	17-18	9-40

చిత్తూరులో బేపూచీ రేషనింగ్

చిత్తూరు, డిశంబరు 1: చిత్తూరు పట్టణంలో బేపూచీ రేషనింగ్ వేటినుండి అమలులోకి వచ్చింది. బియ్యం, గోధుమలు, చక్కెర, రవ వగైరా పట్టణవాసులకు కార్డుల పద్ధతిపై నిక్కముస్తున్నారు.

చిత్తూరు జిల్లా మార్కెటింగ్ సొసైటీ వారు యీ బేపూచీ రేషనింగ్‌ను అమలు జరుపుతున్నారు. రేషనింగ్ వల్ల పదమగునట్లు చూచేందుకు సొసైటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. వంగ్రలాయనాయుడు కృషి చేస్తున్నారు.

బియ్యం వగైరా అమ్మకానికై ప్రతివార్డుకు ఒక్కొక్కటి చొప్పున పట్టణంలో మొత్తం 20 విక్రయ శాలలను ఏర్పాటుచేశారు. ఒక్కొక్క అంగడికి ఇద్దరు ఉద్యోగులను నియమించారు. (స్వ. వి.)

మద్రాసు జిల్లా పరిషత్, చిలకలపూడి.

టెండరు నోటీసు నెం. 9/64-65

ది 16-12-64 వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఈ దిగువ ఉదహరించిన పనులకు టెండర్లు తీసుకొనబడి అదేరోజున సాయంత్రం 4-30 గంటలకు పాక్షికమైన కంట్రాక్టర్లు సమక్షమున తెరవబడును. టెండరు ఫారములు 11-12-64 నుండి 14-12-64 తేదీవరకు ఆఫీసు పనివేళలో మాత్రమే ఆయా పనులకు ఎదురుగా చూపబడిన ధరీదునకు విక్రయింపబడును. కృష్ణా బిల్లా పరిషత్‌లో రిజిస్టర్డైన కంట్రాక్టర్లకు మాత్రమే షెడ్యూలు విక్రయించబడును. పనులకు ఎదురుగా చూపబడిన డిపాజిట్టులను కృష్ణా జిల్లాలోని స్టేట్ బ్యాంక్ శాఖలో జమ కట్టి సదరు చలానాను ప్రతి ఒక టెండరుకు జతపర్చవలెను. పైకము "కృష్ణా బిల్లా పరిషత్ జనరల్ ఫండ్పు"కు కట్టవలెను. తదితర రకమైన డిపాజిట్టులను తీసుకొనబడవు. ఏ ఒక్క టెండర్నైనను లేదా అన్ని టెండర్లు అయినను కారణము తెలుపకుండా నిరాకరించుటకు జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగార్కి పూర్తి అధికారము గలదు. మిగిలిన వివరములన్నియు ఆఫీసు పనివేళలందు తెలుసుకోవచ్చును.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	పని పూర్తి చేయు కాలము	పని యొక్క వివరము	పెక్యూరిటీడిపాజిట్	గడువు తేదీ
		రు.			రు.	రు.పై.
1.	బంటుమిల్లి నుండి లక్ష్మీపురం వరకు 0/0 నుండి 12/0రోడ్డు రిపేరు చేయుటకు	20000	25-3-65	ఎన్. ఎల్.	500	5-10
2.	మంటాడ నుండి చోరగుడి రోడ్డు రిపేరు చేయుటకు	30000	25-3-65	,,	750	10-20
3.	0/0నుండి 9/0వరకు తిరువూరు నుండి రాజవరం రోడ్డు రిపేరు చేయుటకు	30000	25-3-65	,,	750	10-20
4.	-డిటో-9/0 నుండి 18/3 రోడ్డు రిపేరు చేయుటకు	20000	25-3-65	,,	500	5-10
5.	కైకలూరునుండి పోరుకొల్లు పోవు రోడ్డునకు ప్రత్యేక మరమ్మతులు	34000	6 నెలలు	,,	850	10-20
6.	కైకలూరునుండి కరిదిండి రోడ్డునకు ప్రత్యేక మరమ్మతులు	35000	6 నెలలు	,,	875	10-20
7.	నిడ్డన్నపేట నుండి చనుబండ మీదుగా కృష్ణారావుపాలెం రోడ్డుకు ప్రత్యేక మరమ్మతులు	25000	6 నెలలు	,,	625	10-20
8.	విస్సన్నపేట నుండి లక్ష్మీపురం రోడ్డుకు ప్రత్యేక మరమ్మతులు	20000	4 నెలలు	,,	500	5-10
9.	2/2 నుండి 4/6 లో సింగరాయపాలెంనుండి ఉప్పులేటిపోస్టురోడ్డునకు ప్రత్యేక మరమ్మతులు	20000	4 నెలలు	,,	500	5-10
10.	5/0 నుండి 12/0 బంటుమిల్లి నుండి లక్ష్మీపురం పోవు రోడ్డునకు ప్రత్యేక మరమ్మతులు	20000	4 నెలలు	,,	500	5-10
11.	పి. ని. రోడ్డునుండి బలూరువరకు ప్రత్యేక మరమ్మతులు	28000	6 నెలలు	,,	700	10-20
12.	ఏలూరువాడనుండి కొల్లూరు పోవు రోడ్డునకు ప్రత్యేక మరమ్మతులు	22000	6 నెలలు	,,	550	10-20
13.	కొమరంచుండి వేదాద్రి పోవు రోడ్డునకు ప్రత్యేక మరమ్మతులు	20000	4 నెలలు	,,	500	5-10
14.	జగ్గయ్యపేటనుండి పేరూరు మహమ్మద్‌పేట రోడ్డునకు ప్రత్యేక మరమ్మతులు	22000	6 నెలలు	,,	550	10-20
15.	జగ్గయ్యపేటనుండి వేదా

బ్రిటన్ 'నడీపడైన పూర్వగాథ' సర్ విన్‌స్టన్ చర్చిల్ నవంబర్ 30-న తమ 90 వ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంలో ఆయన, తనభార్య లేడీక్లెమెన్‌టైన్ చర్చిల్-79 ఏళ్ళ వయస్సు-(కుడివైపున)తో కలిసి లండన్‌లోని తమ గృహంలో కిటికీవద్ద నిలబడి ఉన్న దృశ్యం. సర్ విన్‌స్టన్ స్వంతనక్కు ఈ ప్రపంచరాజనీతిజ్ఞుని చేతికర్రను పట్టుకొనిఉండటం చిత్రంలో చూడవచ్చు.

బొంబాయిలో పోప్‌కు 10 లక్షల మంది ప్రజల స్వాగతం

భారత్ దర్శిస్తున్నందుకు 'శాంతియాత్రి'కుని హర్షం

బొంబాయి, డిశంబరు 2 :

అంతర్జాతీయ యూఖరిస్టిక్ మహాసభలో పాల్గొనేనిమిత్తం, పోప్ పాల్ నేటిసాయంత్రం ఇక్కడికి వచ్చినప్పుడు పదిలక్షలమంది పైచిలుకు ప్రజలు ఆయనకు ఘనస్వాగతం చెప్పారు.

రోమన్ కాథలిక్ కేంద్ర పీఠాధిపతి అయిన పోప్, ప్రాచ్యఖండాలలో ఒకదేశాన్ని దర్శించటం ఇదే ప్రథమం.

ఇక్కడి శాంతాక్రుజ్ విమానాశ్రయం వద్ద పోప్‌పాల్ దిగినప్పుడు ఆయనకు ప్రథమంగా స్వాగతం చెప్పినవారిలో ఉపరాష్ట్రపతి డా. జకీర్ హుస్సేన్ ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, మహారాష్ట్రగవర్నర్ డా. పి. వి. చెరియన్. ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, శ్రీమతి ఇందిరాగాంధీ ఉన్నారు.

పోప్‌పాల్, ఉపరాష్ట్రపతితో కలసి టాప్‌లెస్ 'ఫోర్డ్ కాంటినెంటల్' కారులో ఆర్చిబిషప్ గృహానికి వెళ్ళేసమయంలో, విమానాశ్రయంనుంచి. ఆర్చిబిషప్ గృహంవరకుగల 15 మైళ్ళపొడుగునా బారులుదీరి నిలబడి ఉన్న ఆశీషజన, సమూహం, 'విసాప్ పాపా', 'గుడ్‌బ్లెస్ ది పోప్' 'భగవంతుడు పోపును రక్షించుగాక' అంటూ జయ జయ ధ్వనాలు చేశారు.

భారత త్రివర్ణపతాక పోప్ జెండా ఎగురవేయబడిన ఎయిర్ ఇండియాలో యింగ్ 'నంగా పర్వత్' 15 నిముషాలు ఆలస్యంగా విమానాశ్రయంవద్ద వాలటంతోనే జనం,సోలీసులను నెట్టుకొని 'పోప్‌వచ్చారు ''పోప్‌వచ్చారు'' అని కేకలు చేసుకుంటూ ముందుకు దూసుకొని వచ్చారు. శాంతాక్రుజ్ విమానాశ్రయంవద్ద యిటీవల ఎన్నడూ యింత జనం గుమిగూడి ఉండలేదు.

పోప్, విమానంనుంచి వెలువలికి వచ్చిన వెంటనేయింకా పెద్దగా హర్షధ్వానాలు మిన్నుముట్టాయి. పోప్ విమానం వెలువలకువచ్చి తన రెండుచేతులతో జనాన్ని ఆశీర్వదించిన పిమ్మట భారత సంప్రదాయానుసారం ముకుళిత హస్తాలతో వ్రత్యభివందనం చేశారు.

కార్డినల్ గ్రేషియస్ వినమ్రవుదస్సరంగా పోప్ బుగ్గలను చుంబించారు.

పోప్ 'గాంగ్‌పే' మెట్లుదిగి క్రిందికిరావటంతోనే ఉపరాష్ట్రపతి డా. జకీర్‌హుస్సేన్, ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, మహారాష్ట్ర గవర్నర్ డా. పి. వి. చెరియన్, ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగ్‌శాఖమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, పార్లమెంటుసభ్యురాలు శ్రీమతి విజయలక్ష్మిపండిట్, గోవా ముఖ్యమంత్రి శ్రీ దయానంద బాండోడ్కర్ ప్రభృతులు ఆయనకు స్వాగతం చెప్పారు.

తమ ప్రథమ విదేశీ పర్యటనకు భారతదేశాన్ని వ్రత్రధమంగా ఎంచుకోవటం భారతీయుల మహాదృష్టమని డా. జకీన్‌హుస్సేన్ పోప్‌నుద్దేశించి పలికిన స్వాగతవాక్యాలలో అన్నారు.

భారతప్రభుత్వం తరఫున, భారత ప్రజల తరఫున పోప్‌కు హృదయపూర్వకమైన స్వాగతంచెప్పుతూ ఉపరాష్ట్రపతి ఆయనతో కరచాలనం చేశారు.

''మీరు ప్రాతినిధ్యంవహిస్తున్న ఆధ్యాత్మిక విలువలు, మీ అకుంఠిత శాంతికృషి, భారతదేశంయొక్క ప్రాచీన వారసత్వానికి మూలస్తంభాలుగా నిర్వచిడినన్నాయి. 'మా ప్రజల సంక్షేమానికి భాగ్యోన్నతికి మీరు ప్రార్థనలు సంపాదనీ శుభకాంక్షలు తెలుపాలనీ మేము అర్థిస్తున్నాము. అని డా. జకీర్ హుస్సేన్ చెప్పారు.

ఈ స్వాగతానికి పోప్ సమాధానం యిస్తూ తమకు స్వాగతం చెప్పటంకోసం ఎంతో దయతో శ్రమపడవచ్చినందుకు కృతజ్ఞత తెలిపారు. 'నగారవంగా మీకు భారతప్రభుత్వ సభ్యులకు మా జోహార్లు అర్పిస్తున్నాము' అన్నారు.

భారతప్రజల మధ్యకు రావటం మాకెంతో ఆనందంగా ఉంది. ప్రపంచశాంతికి అలసట నెరుగని కృషిసాగిస్తూ, ప్రపంచదేశాల సామరస్యంతో అభ్యున్నతికోసం నిరంతరం పరిశ్రమచేస్తున్న మహత్తరమైన ఉదాత్తమైన, భారతప్రజలంపట్ల మా స్నేహాన్ని, ప్రశంసను స్వయంగా అభివ్యక్తం చేయాలని యిక్కడికి వచ్చాను'' అని పోప్ చెప్పారు.

భారతప్రజలకు యానన్మందికి, పురుషులు స్త్రీ బాల బాలికలు ప్రతిఒక్కరికీ మా శుభాకాంక్షలు ఆసియాఖండాన్ని అన్నిజాతులకు, ప్రపంచంలోని ప్రతిజాతికి మా శుభాకాంక్షలు అందజేస్తున్నాను అన్నారు.

బొంబాయి, డిశం 2: ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఉపరాష్ట్రపతి డా. జకీర్‌హుస్సేన్ రాత్రి పోప్‌ను దర్శించారు.

కేంద్ర సమాచారశాఖమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ, మహారాష్ట్ర గవర్నర్ డా. పి. వి. చెరియన్, ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్, పార్లమెంటు సభ్యుడు శ్రీ గోపీనాథ్ అల్వా, రాజ్యసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి వయొలెట్ అల్వాలు గూడా సందర్శించారు.

నీరంలా, పోప్ మకాముచేస్తున్న ఆర్చిబిషప్ గృహానికి, రాత్రి 9-40 కి వెళ్లి 10-10 నిముషాలవరకు ఆయనతో గోష్ఠి జరిపారు.

సామూలుగా జరిగే పరిపాటులు యింకా యితర లాంఛనాలు ముగిసినపిమ్మట, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రితో పోప్ 10 నిముషాలపేపు ఆంతరంగికగోష్ఠి జరిపారు.

పాయంత్రం జరిగిన స్వాగత సన్మానాల అనంతరం, డా. జకీర్‌హుస్సేన్, శ్రీ శాస్త్రి, శ్రీమతి ఇందిరాగాంధీ తన దర్శనంకోసం వచ్చినప్పుడు పోప్ పాల్ ఈ మాట అన్నారు:

అయితే ఆ అనంతరం మహారాష్ట్ర ముఖ్యమంత్రి వి. టి. బి. విలేకరితో మాట్లాడుతూ ''అరెస్టుచేయబడిన వ్యక్తులు విడుదల చేయబడినట్లు పోప్ కు వివేదించిన సమాచారం పూర్తిగా నిజంకాదన్నారు. బనసంఘం వాయకులపై విధింపబడిన కొన్ని నిర్బంధ ఉత్తర్వులను రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించిందేగాని, అరెస్టు చేయబడిన హిందూమహాసభ కార్యకర్తలలో ఎవరినీ వదిలిపెట్టలేదని చెప్పారు.

పోప్‌ను దర్శించినవారిలో శ్రీ నాయక్ గూడా వున్నారు,

మహారాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలో మొత్తం 20 మందికాకా హిందూమహాసభ వారిని ఈ సందర్భంగా అరెస్టు చేసివుంది.

బొంబాయి ఆసియాకు చిహ్నప్రాయం

పోప్ ప్రశంస : ప్రజలకు ఆశీస్సు

బొంబాయి, డిసెంబర్ 3 : బొంబాయి మహానగరం ఆసియా ఖండానికి చిహ్నప్రాయంగా తమ మనస్సులోని నిలిచిపోయిందని పోప్ 6-వ పాల్ నేడు అన్నారు.

బొంబాయి మేయర్ డాక్టర్ బి. వి. దివ్జీ కార్పొరేషన్లో కాంగ్రెస్ పక్షనాయకుడు మాధవన్, ప్రతికూలపక్షంనాయకుడు బొపట్ కమీషనరు సుబ్రాంకర్ వలువురు కౌన్సిలర్లు, బిషప్ కార్డినల్ గ్రేషియస్ ఇంట నేటి పుదయం పోప్‌ను సందర్శించారు.

ఆ సందర్భంలోనే పోప్ వారికి తమ ధన్యవాదాలర్పించి, బొంబాయి మహానగరాన్ని ప్రశంసించి, నగరప్రజలకూ, భారతీయులకూ భగవంతుని అనుగ్రహం సంపూర్ణంగా సమకూరాలని ఆశీస్సులు తెలిపారు.

మేయరుకు బంగారు, వెండి, కంచు పతకాలను బహూకరించారు.

పోపును నేటి ఉదయం సందర్శించినవారిలో కొందరు ప్రముఖులు: గుజరాత్ గవర్నరు మెహదీనవాజ్‌జంగ్, పంజాబు గవర్నరు హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్, రైల్వేమంత్రి ఎస్. ఎ. పాటిల్, గోవా ముఖ్యమంత్రి దయానంద బాండోడ్కర్, సర్ హోమీమోడీ,బొంబాయిషరీఫ్ ఎ.బి. నాయర్, మాజీ మేయర్లు విఠల్‌భాయ్ బందూర్‌వాలా, వి. బి. వోర్లీకర్, వి. ఎస్. దేశాయ్.

ప్రయాణంలో పోప్‌కు దేశదేశాల శుభాకాంక్షలు

బొంబాయి, డిశం 2: పోప్‌పాల్ ఎయిర్ ఇండియా బోయింగ్‌లో రోమ్‌నుంచి బొంబాయికి ప్రయాణంచేసే సమయంలో దేశదేశాలకు శుభాకాంక్షలుచెప్పి, తిరిగి వారి శుభాకాంక్షలను స్వీకరించినట్లు పోప్ విమానానికి పారధ్యం వహించిన కెప్టెన్ వి. ఎస్. షిరోడ్కర్ వెల్లడించారు.

రష్యా వ్యోమనౌక: టాస్ ప్రకటన

మాస్కో, డిశంబరు 3: కుజగ్రహం దగ్గరకు పోయేట్లు రష్యా ప్రయోగించిన వ్యోమ కాక ''జోండ్-?'' గతరాత్రి పది గంటల (మాస్కో కాలమానం) వేళకు భూమికి 441000 మైళ్ళదూరంలో వున్నట్లు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది. సమాచార ప్రసారాలను బాగా సాగిస్తున్నదని శక్తి తగ్గిపనిచేస్తున్నదని నిన్న టాస్ తెల్పింది. అయితే ఈ విషయాన్ని గూర్చి నేటి ప్రకటనలో ఏమీలేదు.

శాస్త్రి సందేశం

బొంబాయి, డిశంబరు 2: పోప్‌కు స్వాగతంచెప్పేందుకుగాను లండన్ వెళ్ళి బొంబాయికి రావటం, తనకు ఆ సందర్భికలిగిస్తున్నదని ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి, నేటి మధ్యాహ్నం ఢిల్లీనుంచి యిక్కడికివచ్చిన పిమ్మట ఆకాశవాణికి ఒక సందేశం యిస్తూ తెలియజేశారు.

డా. రాధాకృష్ణకు పోప్ సందేశం

పోప్‌విమానంనుంచి, డిశంబరు 2: పోప్ పాల్ నేడు తన విమానం, భారత అంతరిక్ష హద్దుల్లోకి ప్రవేశించటంతోనే రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఒకసందేశం పంపించారు.

'భారతప్రభుత్వ సభ్యులకు. ప్రియమైన భారతప్రజలకు జోహార్లు అర్పిస్తున్నాను. భగవంతుడు వారికి సమస్త శుభాలు చేకూర్చుగాక, మాకుస్వాగతపర్వ సన్నాహంగా భారత విమానబలం తాలూకు యుద్ధవిమానాలను పంపినందుకు కృతజ్ఞులము'అని పోప్ తమ సందేశంలో పేర్కొన్నారు.

పోప్ కారుణ్యం

బొంబాయి, డిసెంబరు 3: తన రాకను పురస్కరించుకొని ప్రదర్శనలు జరుపుతామని బెదిరించగా మహారాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేసిన వ్యక్తులను విడుదల చేయించవలసిందిగా పోప్‌పాల్ గతరాత్రి ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుస్సేన్‌ను అభ్యర్థించారు.

వారిని ఎప్పుడో విడుదలచేయడం జరిగిందని అప్పుడు 'పోప్'కు నివేదించబడినది. అప్పుడు పోప్ తమభాషలో అన్నమాటలు ఇట్లా అనువదించబడినాయి: ''వారిలో (ఆ వ్యక్తులలో) స్నేహపూర్వకంగా కరస్పర్శనం చేయడానికి నేను సిద్ధంగా వున్నానని చెప్పండి. వారిని ప్రేమతో, అనురాగంతో మన్నించవలసని చెప్పండి.''

డా॥ హుస్సేన్, శ్రీ శాస్త్రి, శ్రీమతి ఇందిరాగాంధీలతన దర్శనంకోసం వచ్చినప్పుడు పోప్ పాల్ ఈ మాట అన్నారు:

రామాయణం: భారతం

చాలా అమూల్యమైనవి : పోప్‌పాల్ అభిప్రాయం

బొంబాయి, డిశంబరు 2 : భారత రామాయణాలను పోప్ పాల్ నేడు చాలా అమూల్యమైన గ్రంథాలు అభివర్ణించారు.

శ్రీ రాజగోపాలాచారి ఇంగ్లీష్‌లో సంగ్రహంగా వ్రాసిన ఈ రెండు గ్రంథాలను శ్రీ జోషీఅల్వా పోపుకు బహూకరించారు. అప్పుడు పోప్‌పాల్ ఈ మాట అన్నారు.

పోప్ : ప్రధాని ప్రశంస

బొంబాయి, డిశంబరు 2 : పోప్ పాల్ వ్యక్తిత్వం గొప్పగా వున్నదని, ఆయన వినయసంపద అద్భుతమైనదని ప్రధానమంత్రి శాస్త్రి నేడు కాథలిక్ పీఠాధిపతిలో మంతనాలు జరిపివచ్చిన అనంతరం అభివర్ణించారు.

భారతదేశం పోప్‌కు ఏంతో వచ్చిందని, భారత ప్రజలు ఇచ్చిన స్వాగతం ఆయనను ముగ్ధుణ్ణి చేసిందని గూడా శ్రీ శాస్త్రి అన్నారు.

ఆహారోత్పత్తికి సంబంధించిన అన్నిశాఖలపనిలో అధికసమన్వయం

అర్థంలేని విమర్శలు

శాసనసభలో శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రసంగం

హైదరాబాద్ డిశంబర్ 1 : ప్రభుత్వపక్షముపై ప్రజలకు అవకాశం వచ్చినప్పుడల్లా అచంచల విశ్వాసమున్నదని ఉప ఎన్నికలన్నిటిలో ఋజువైనదనీ, అందువల్ల ప్రభుత్వంపై అవిశ్వాసతీర్మానం ప్రతిపాదించటం వల్ల ప్రజల అభిప్రాయాన్ని తృణీకరించడమేనని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి శాసనసభలో మాట్లాడుతూ చెప్పారు. దిప్రధ్యక్షుడు వాసుదేవ కృష్ణాజీ నాయక్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.

శ్రీ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యులకు ఉత్తేజకరంగా నీలి ప్రతిభరమైనవ, హితవేదేశాన్ని చేశారనీ, వారు విశాల హృదయంతో ఈ పరిస్థితిని వివరించారనీ, దాన్నను పరించి పరిస్థితి మెరుగు గావడానికి అందరూ మన్నించవలసి ఉంటుందన్నారు. ''శ్రీ వాగి రెడ్డి మాట్లాడితే వారి కంఠంలోనే కొన్ని కొంపలు కూటిపోతున్నట్లు పోవభాన వి స్యాసాలు చూపగలరు. ఛారి వా క్పాతు ర్యాన్ని మెచ్చుకోవాలి. ఇక లచ్చన్న గారు ముప్పై చెడ్డపనులు చేసినా ఒక్కనుంచినిపుంటే చాలువన్నారు. మంచిని మరచి చెడ్డనే కంటికి పూసుకుంటే ఏమి చెప్పగలము?నాదు పళ్ళు పటపటకొరికి, బంగాళాఖాతంలో నీవో కలపాలని చెప్పవమాటలుచూస్తే భూమిని చాపచుట్టగాచుట్టిన వ్యక్తి జ్ఞాపకానికివస్తారు. పాలమూరు ఎన్నిక పలితంచూస్తే ఎవరు బంగాళాఖాతంలో పడ్డారో తెలుస్తుంది. పి. డబ్ల్యు. డి. మంత్రిత్వశాఖమగూర్చి ప్రమోవన్నగూర్చి పిల్లలమర్రి అంత ఆక్రోశం వెల్లడించ వనరంలేదు. ఆహారమంత్రిపాలన గూర్చి అన్నద్వేషం చూపారు గాని వార్తలు, నీలివార్తల ప్రచారం చెయ్యడం మంచిదిగాదు. ఆహార పరిస్థితి మెరుగు కావలసింది.మనుష్యులో మార్పులు ఎల్లా? ఆహార కొరతకు మిగ్గర్లు భూస్వాములే కారణమని పిల్లలమర్రి అంటారు.ప్రణాళిక కారణమని లచ్చన్నఅంటారు. మనకు ఉత్పత్తి రాష్ట్రంలో ఎక్కువలేదని మందరయ్య అంటారు. ప్రతిపక్షాలతోనికాభిప్రాయంలేదు. ఆ విశ్వాస ప్రవేపాదనకన్న చెయ్యలగిన మంచిపనిలేదని ఇది ప్రతిపక్షం వారికి నిర్మాణాత్మకమైన సూచనలు చెయ్యాలి. రేషనింగ్ కావాలని మందరయ్య అన్నారు. వద్దని అచ్చన్న నిత్య వాధంగారలు అన్నారు. అందరూ అంగీకరించే ప్రమాణాన ఉండాలని పెద్దలు నిత్యవాదం గారు అన్నారు. ప్రతిపక్షనాయకులలో వ్యాధిప్రాయాలు ఉన్నవి. అంధుణ— ఏనుగుకళ్ళ లాగ ప్రతిపక్షనాయకులు వర్తించారు.

స్వేచ్ఛా వ్యాపారం కావాలని కొందరు అంటున్నారు. మరి సరిపార్థులు అరికట్టటం వద్దా? పేదలకు నరఫరా చేయాలాచద్దా? గుప్తుఅంముందు బండి పెట్టినట్లు వ్యవహరించరాదు. మనవి తిరుగురాష్ట్రి మన్నట్లు సుందరయ్య అన్నారు. దేశమంతటిని ఒక ప్రాంతంగా పరిగణించాలని ప్రభుత్వం అనుకుంటోంది. తరుగు ఉన్నచోట్ల పంపాలా వద్దా?

శ్రీ నరసింహారావు: పంపకన్నని సుందరమ్మ అనాలి.

శ్రీ శ్రీరామమూర్తి: ఇది తరుగు రాష్ట్రం గనుక ముందు రాష్ట్ర అవసరాలు తీరవలసి వస్తే రాష్ట్ర అవసరాలు చూడవద్దా అనే ధోరణిలో మాట్లాడారు. ఆ ధోరణి పనికిరాదు. ప్రతిపక్షంలో ద్వంద్వధోరణి వారిలో కలగకు పోరినాయి. గృహాన్నిద్రం వచ్చింది. వారిలో వారికే విశ్వాసంలేదు. ప్రభుత్వంపై విశ్వాసం ఎల్లావస్తోంది. ప్రతిఘటన, సంఘర్షణ వారు కోరుతారు. అన్ని చిద్రోహ కార్యక్రమంలో వారు ఈజధ్య నిమగ్నమయ్యారు. సభర్లో సమర్థించు కున్నారు. ఇవి ఆ పనిముగిసే సమయానికి ప్రభుత్వంపై అనిశ్వాస మంటూ ముందుకు వస్తారు. ఓడిపోయినప్పుడే ప్రతిష్టపుంజకొనేందుకు చేసినవని ఇది. అంతకన్న భిన్నంగాదు.

సుబ్రహ్మణ్యం ఆలోచన: ధాన్యవ్యాపారసంస్థ ఏర్పాటు బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 :

వ్యవసాయఉత్పత్తికి సంబంధించిన అన్ని శాఖలపనీ మరింత సుసంఘటితంగా జరిగేటట్లుచేయటానికి ఏమేమి చేయాలో ఆలోచిస్తున్నారనీ, తాము ఒకనిర్ణయానికి రావడంతోటే పార్లమెంటుకు తెలుపుతారనీ కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

ఆహార మంత్రిత్వశాఖకు సంబంధించిన పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘాలలో మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యం ఇంకా ఇట్లా అన్నారు:

వ్యవసాయ పంటల ధరలగురించి పరిశీలించే సంఘాన్ని త్వరలో నియమిస్తాము. వ్యవసాయ పంటల ధరలకూ. ఇతరవస్తువుల ధరలకూ వుండవలసిన సంబంధాన్నికూడా ఆ సంఘం పరిశీలిస్తుంది.

ధాన్యవ్యాపారం అంతా చేపట్టాలని ప్రభుత్వ అభిమతం కాదు. వర్తకుల ప్రవర్తనపట్ల చాలామందికూ ధాన్యవ్యాపార సంస్థ కార్యకలాపాలు వుంటాయి.

రెండు మూడేండ్లుగా వ్యవసాయోత్పత్తి ఎదురు బొదురుగలు లేకుండా వుండిపోయింది. ఆ స్థితినుంచి ఉత్పత్తి విస్తరించేటట్లు చేసేందుకు సమ సంస్థాయిలోనూ ఒక సూత నోత్సాహం. కార్యదీక్షా కలిగించాలి. సాంకేతిక నిపుణులపై ప్రభుత్వానికి నలభరిచ్చేందుకు ప్రణాళికలను నియమించవలసి వుంటుందనుకొంటాను.

వివిధశాఖలపని సుసంఘటితంగా జరిగేట్లు చేయటానికే కాక, మరొకవైపున చిన్న నీటి వనరులు, కల్పన, భూసారరక్షణ, ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించటం మొదలైన వాటికి ముందుగానే కార్యక్రమాలు వేస్తున్నాము ఎరువులను ఎక్కువగా వాడేందుకు ఏ పేమి చేయాలో ఇక సాంకేతిక సంఘం పరిశీలిస్తున్నది.

కార్పొరేషన్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

ధాన్య వ్యాపార సంస్థను నెలకొల్పటానికి వుద్దేశించిన బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది. లోక్‌సభ దీనిని ఇదివరకే ఆమోదించివుంది.

శ్రీ సుబ్రహ్మణ్యం దానిపై చర్చకు జవాబు చెబుతూ ఈ కార్పొరేషన్‌ను పెట్టటంలో రాజకీయ సిద్ధాంతం ఏమీ లేదన్నారు. ప్రస్తుత ఆహార పరిస్థితినీ, భవిష్యత్తులో పెరుగబోయేవున్న ధోరణులూ మా దృష్టిలో వుంచుకొని ప్రజలకు ఆహార ధాన్యాలను అందుబాటులోవుంచే లక్ష్యంతోనే దీనిని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపాలని కాంగ్రెస్ సభ్యుడే అయిన శ్రీ ఆర్. పి. సిన్హా తెచ్చిన ఒక సవరణనూ, ఇతరులు తెచ్చిన సవరణలనుకూడా సభ తిరస్కరించింది.

కేరళ పరిస్థితిని గురించి మాట్లాడుతూ, అది ఇప్పుడు చక్కబడిందనీ, ఇంకెప్పుడూ ఇట్లా జరగదనీ వారు కోరుతారు. అన్ని చిద్రోహ కార్యక్రమంలో వారు ఈజధ్య నిమగ్నమయ్యారు. సభర్లో సమర్థించు కున్నారు. ఇవి ఆ పనిముగిసే సమయానికి ప్రభుత్వంపై అనిశ్వాస మంటూ ముందుకు వస్తారు. ఓడిపోయినప్పుడే ప్రతిష్టపుంజకొనేందుకు చేసినవని ఇది. అంతకన్న భిన్నంగాదు.

రెండు మూడు నెలల్లో చైనా చే ఇంకో అణ్వస్త్రం పరీక్ష?

వాషింగ్టన్‌లో వదంతి: టైమ్సు పత్రిక కథనం

లండన్, డిశంబరు 3:

ఇంకో రెండు మూడు నెలలలో, అనగా 8 లేక 10 వారాలలో చైనా ఇంకో అణ్వస్త్రాన్ని పరీక్షించవచ్చుననే వార్తలు వాషింగ్టన్‌లో ప్రచారం అవుతున్నాయి. ఈ వార్తను వాషింగ్టన్‌నుంచి తన విలేఖరి పంపగా లండన్ టైమ్సు ప్రకటించింది. చైనా మొదటి బాంబు పరీక్షను గూర్చి కూడా ఇట్లాగే ముందు వాషింగ్టన్‌లో వార్తలు ప్రబలి నిజమైనాయి.

మొదటి బాంబుపరీక్ష జరిగి ఇంకా అట్టే కాలం కాకముందే, చైనా రెండో బాంబును పరీక్షించడానికి పూనిక పహిస్తూ వుండటం అమెరికాలోనే గాక, బ్రిటన్‌లోకూడా చాలా ఆందోళనను కల్గిస్తున్నది. మొదటి బాంబు పరీక్ష అనంతరం పాశ్చాత్య రాజ్యాలు చైనా అణ్వస్త్ర నిర్మాణశక్తిని గురించి ఒక విధంగా భావించాయి. బాంబును పరీక్షించినా,అణ్వస్త్ర రాజ్యం కావడానికి చైనాకు చాలాకాలం పడుతుందని అనుకున్నాయి. కాని ఇప్పుడు ఈ వర్తమానంలో చైనా అణ్వస్త్రరాజ్యం కావడానికి పూర్వంఅనుకున్నంతకాలం పట్టదని, అంతకంటే ఎంతోముందుగానే చైనా అణ్వస్త్ర శక్తి అయికూర్చుంటుందని తేలిపోతున్నది. అందుచేతనే ఆందోళన.

చైనా అణ్వస్త్రపరీక్షా వ్యవహారాన్నిగూర్చి లండన్ టైమ్సు విలేఖరి ఇట్లా వ్రాశాడు:

''భారతదేశంలో గూడా అణ్వస్త్ర ఉత్పత్తి జరగాలనే ఉద్యమం సాగులోంది. ఇందునిమిత్తం భారతప్రభుత్వం ఒత్తిడికూడా చేయబడుతున్నది. దీన్ని ప్రతిఘటించడం కష్టం కావచ్చు. భారత్‌కు అణుద్రవ్యాలు వున్నాయి. బాంబులు నిర్మించుకోగల నైపుణ్యం వుంది. తనకు చైనావల్ల ప్రమాదం అధికం అవుతున్నదని అనిపిస్తే, భారతదేశం కూడా అణుబాంబుల నిర్మాణానికి దిగవచ్చు. అందుకు డబ్బును మళ్ళించవచ్చు. ఇట్లా పరిస్థితి జటిలంగా తయారవుతున్నది. అణ్వస్త్ర వ్యాప్తిని అరికట్టేందుకు ఒప్పందాన్ని వాంఛిస్తున్నవారికి ఇది విషమపరిస్థితిలో త్రోస్తున్నది.''

ఈ పరిస్థితి ఇట్లా పరిణామం చెందుతున్నందువల్ల ఇప్పుడు లండన్‌కు వచ్చిన శ్రీశాస్త్రి బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్ భారతదేశం రక్షణకు సంబంధించిన సమస్యలకు గూర్చి ముఖ్యంగా చర్చించవచ్చునని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు. ఇంతవరకు ఈ విషయాన్ని గూర్చి భారతదేశం ఏదో సాధారణంగా తప్ప, ప్రత్యేకంగా ఎవరిలోనూ చర్చించింది లేదు. అందువల్ల ఇప్పుడు జరిగే ఈ మంతనాల మూలంగా ఎటువంటి నిర్ణయాలు జరిగినా, వాటి శ్రీ విల్సన్ వాషింగ్టన్‌కు వెళ్ళేప్పుడు వెంట బెట్టుకు పోతారు. అక్కడ అమెరికా నాయకులతో ఆయన జరిపే మంతనాలలో ఈ విషయాలు గూడా ప్రస్తావం కాగలవనే పరిశీలకులు భావిస్తున్నారు.

భారతదేశం రక్షణ వ్యవహారాలకు సంబంధించిన విషయాలలో జరిగిన ఏది సంవత్సరాలుగా అమెరికా బ్రిటన్ చెప్పిన మాటలను విశ్వసించి పడుచుకుంటున్నదనే విషయం రహస్యం ఏమీవాదు.

ఆళ్లగడ్డలో కలరా 12 మంది మృతి

కర్నూలు, డిశం 3: ఆళ్లగడ్డ పట్టణంలో కలరా వ్యాధి చాలా ఉధృతంగా వున్నదని, గత నెల 27 వ తేదీనుండి దాదాపు 26 మందికి కలరా సోకగా 12 మంది చనిపోయారని, ఆళ్లగడ్డ పట్టణ ప్రజలు చాలా భయపడుతున్నారని ఇక్కడి బిల్లా ఆరోగ్యశాఖాధికారికి వార్తలందినట్లు తెలుస్తున్నది.

ZENITH
DOMESTIC & INDUSTRIAL SEWING MACHINES
దయారుచేయువారు: జి. ఓబిష్ మెషినరీ సప్లయిస్ కంపెనీ, 136, హాంట్ రోడ్, మద్రాస్-6. ఫోన్: 82551. 9. ఆంధ్రప్రదేశ్ నుండి వ్యాపార విచారాలు వ్రాయగోరదమైనవారు

ఉచితము : ఉచితము
తెల్లమచ్చలు
మా ప్రభాతిపహించిన 'డాగ్‌సాఫా' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం॥ నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చలు తెలుపుదనం అటుపైన కొన్ని రోజులోనే పూర్తిగా బాగుపడియు శక్తిగలదు. ఉచితంగ ఒక పాకెట్ మందుశాస్త్రబద్ధము.నకలుసుమూని మోసపోకండి.Ashoka Treatment Centre, P. O. Katri Sarai (Gaya)

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సుశాఖ, నెల్లూరు
టెండరు నోటీసు
పని పేరు: దగదర్తి స్కీము-కోవూరుతాలూకా మెయిన్ కెనాలునుండి బ్రాంచి కాలువలు త్రవ్వుట-నెల్లూరు జిల్లా.
మూవరిం టెండింగ్ యింజనీరుగారి ఆఫీసులో 17-12-64 తేదీన పై పనికి కె. టి. ఫారములలో ఏల్లు టెండర్లు తీసికొనబడుతుంది.
టెండరు డాక్యుమెంట్ల ఖరీదు: రు.10-20
టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేది: 9-12-64.
టెండరు ధరావతు మొత్తము:-రు. 5,000
(సం) సి. హెచ్. జగన్మోహనరావు, సూపరింటెండింగ్ యింజనీరు, నెల్లూరు సర్కిల్- నెల్లూరు.

విజయవాడ 1వ అదనపుకోర్టులో
S. C. 272/1964
వాది: దేవినేని జేయ్య.
ప్రతివాదులు: 1. సూరపల్లయ్య కొడుకు of రామస్వామి 2. వేముల బిక్షాలు Son of బీడియ్య 3. వేముల వీరాస్వామి Son of కోటయ్య 4. తమ్మశెట్టి వెంకటస్వామి Son of గురవయ్య. 1, 2 సా॥ కొండపల్లి 3, 4 సా॥ విజయవాడ.
వాది ప్రతివాదులపై ప్రాంశరినోటీసు బట్టి ఆ దావా దాఖలు చేయగా ప్రతివాదులకు నోటీసు నిమిత్తం 8-12-64 వ తేదీన వాయిదా వేసారు. గాన వాయిదారోజు పురుషుడు 11 గంటలకు కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెల్పుకొనినయెడల పరోక్షమందు తీర్మానించెదరు. సర్వా నాగేశ్వరరావు వాది తరఫు అడ్వకేటు

నాగార్జునసాగరు (డామ్)
టెండరు నోటీసు
10/MD2/64-65 తేది 19-11-64
నాగార్జునసాగరులో ఉపయోగించిన ఎక్స్‌టిబేకర్ పికప్‌వ్యాను (నడపిన భాగములతో యున్నది) కొనుటకు సీలుపేసిన టెండర్లు 22 డిసెంబర్ 1964 తేదీ సా॥ 4 గంటలలోపుగా చేరునట్లు ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, మెకానికల్ డివిజను-2, నాగార్జునసాగరుదామ్, విజయపురి నార్త్, మీరియా గూడా తాలూకా, నల్గొండజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి కోరబడుచున్నవి. టెండర్లను ఆఫీసుపని వేళలలో 4-30 గంటలకు హాజరైన టెండరువాళ్ల సమక్షములో తెరువబడును.
టెండరు ఫారములు కొనదలచినవారు టెండరు ఫారము పెట్టు బాటికి రు. 5-10 పై॥

గంటల పంచాంగం

శ్రీ క్రోధినం॥ కార్తీక బ॥ అమావాస్య 1964 నం॥ డిసెంబరు 4 శుక్రవారం
తు॥ అమావాస్య ఉ. 6-48; జ్యేష్ఠ తె. 5-54; వర్జ్యం ప. 9-16 ల 11-4 తు॥

మార్గశిరమాసము
తు॥ పాడ్యమి డిసెంబరు 5 శనివారం
శు॥ పాడ్యమి ప. 9-20 మూల (పూర్తి); వర్జ్యం ప. 2-57 ల 4 45 తు॥

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవరి యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మవథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి నం॥ కార్తిక బ॥ అమావాస్య శుక్రవారం

వ్యవసాయాభివృద్ధి: శ్రీ సెన్ సలహా

ఆహారస్థితి క్లిష్టంగా తయారైన తర్వాత, ఇందుకు వ్యవసాయరంగంలో ఉత్పత్తి అనుకున్నట్లు సాగకపోవడం ఒక ప్రధానకారణంగా పేర్కొనడం జరుగుతున్నది. అంతేగాక వాతావరణ పరిస్థితులు సరిగా లేకపోవడం, శాస్త్రీయపద్ధతి వ్యవసాయాన్ని రైతులు సాగించకపోవడం మొదలైన చిల్లర కారణాలుకూడా చెబుతున్నారు; ఇవి అసలు కారణాలుకావు. వ్యవసాయ రంగంలో ఆహారధాన్యోత్పత్తి కుంటుపడిపోయిందంటే అందుకు లోపాలు ఎక్కడవున్నాయో తేల్చి తెలుసుకోకుండా వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలను నిర్ణయించుకొనడం శాస్త్రీయ పద్ధతికాదు. ఒక్క భారతదేశం విషయమేగాక, ప్రపంచ రాజ్యాలన్నిటి సంగతి సందర్భాలు తెలిసిన ప్రపంచ ఆహారసంస్థ డైరెక్టర్ జనరల్ డా॥ బి. ఆర్. సెన్ వ్యవసాయోత్పత్తి అవసరాలకు సంబంధించిన సమస్యను పూర్తిగా పరిశీలించవలసి వున్నదని, అందుకు ఒక ఉన్నతస్థాయి సంఘాన్ని నియమించాలని సూచించారు. అసలు ఈ పనిని ప్రభుత్వం ఎప్పుడో చేసివుండవలసింది. 1950-1961 మధ్య పండినవిధంగా ఆ తర్వాత పంటలు పండలేదు. అప్పుడు ఆహార ధాన్యోత్పత్తి అభివృద్ధి రేటు సాలుకు 3.5 శాతం వుండేది. ఆతర్వాతి తగ్గిపోయింది. పెట్టుబడులు పెట్టకపోవడంచేత తగ్గిందా? లేక అవి సరిగా వినియోగం కాకపోవడంచేత దెబ్బతిన్నదా? లేక మన ప్రణాళికా పద్ధతిలోను, నిర్వహణలోను లోపాలు వుండడం చేత ఈ పరిస్థితి ఇట్లా తయారైందా? భూసంస్కరణలను బాగా అమలు జరిపితే పంటలరాలుబడి తెగ సెరిగిపోతుందన్నారు. అది అనుకున్నట్లు జరగలేదు. ఇప్పుడు ఆ సంస్కరణలను కొంత ఆపివుంచడం మంచిదన్న భావానికి వచ్చారు. ఇట్లాగే చాలా విషయాలలో జరుగుతున్నది. ఇందుకు కారణం ఏమిటి? మన ఆలోచనలు, పథకాలు అన్నీ, పుస్తకాలలోవున్న కొన్ని అభిప్రాయాలను బట్టి జరుగుతున్నాయేగాని, దేశంలో ఉన్న యదార్థ పరిస్థితులను బట్టి జరగడంలేదు. ఆ యదార్థ పరిస్థితులేమిటో ఇంతవరకు మనం సాకల్యంగా తెలుసుకోలేదు. ఇప్పటైనా అందుకు ప్రయత్నం జరగాలి. రెండు ప్రణాళికల అనంతరం, వాటి ద్వారా సాధించిన అభివృద్ధి రేటు మూడవ ప్రణాళికలోకంటు పడిపోయిందంటే ఆ ప్రణాళికాపద్ధతి, అభివృద్ధి కృషి ఎట్లానడుస్తున్నవో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పుడు నాల్గవ ప్రణాళిక వ్యవసాయ రంగంలో 5 శాతానికి తక్కువ కాకుండా అభివృద్ధి రేటు (ముఖ్యంగా సాధ్యమైతే వ్యవసాయ రంగంలో అంతకంటే ఎక్కువ రేటు) సాధించాలని ప్రభుత్వం ఆశిస్తున్నది. మూడవ ప్రణాళికలో మన అభివృద్ధికృషి అంతచక్కగా కొనసాగిందన్నమాట. దాన్ని చక్కదిద్దుకోకుండా నాల్గవ ప్రణాళికకు ఉపక్రమిస్తే ప్రయోజనమేమిటి? మొదటి రెండు ప్రణాళికలకాలంలోను సాధించిన ఈ అభివృద్ధిరేటు మూడవ ప్రణాళిక కాలంలో ఒకశాతం పడిపోయిందనుకున్నా నాల్గవ ప్రణాళికలో 5 శాతానికి తగ్గని అభివృద్ధి రేటు సాధించాలంటే, పూర్వంకన్నా రెట్టింపుకృషి జరగవలసివుంది; నూటికి నూరు పాళ్ల అభివృద్ధి సాధించవలసి వుంటుంది. దీన్ని ఎట్లా సాధిద్దామనుకుంటున్నారో తెలియదు.

దీనికితోడు జనాభా పెరుగుదల అధికమవుతున్నది. డా॥ సెన్ ఈ విషయాన్ని చక్కగా వివరించారు. పూర్వం 2 లేక 2.1 శాతంగా వుంటున్న ఈ పెరుగుదలరేటు నిరుడు 2.4 శాతానికి వెళ్లింది. అంటే సాలీనా ఇంకో 33 లక్షలమంది చొప్పున పెరుగుతున్నదన్నమాట. ఇప్పుడువరిపాలనా నిర్వహణకు ధాన్యవ్యాపార నిర్వహణకు సంబంధించిన సమస్యలకన్నా పెరుగుతున్న జనాభా సమస్యను అనుసంధానం చేసుకొని, అందుకు తగినవిధంగా ఆధిక ఆహారోత్పత్తిని సాధించడం ఎట్లాగో ఆలోచించుకోవలసి వుంది.

అంతేగాక మన దేశంలో సాగులోకి విస్తృతంగా భూములను తీసుకురాగల అవకాశం అట్టేలేదు. ప్రతి ఎకరాలోను పంటల రాలుబడి అధికంచేసుకోవడమే మార్గం. అంతేగాక ఏరకం పంటలక్రింద ఎంత భూమి వుండాలోకూడా స్పష్టంగా నిర్ణయించుకోవాలి.

ఆహారం పంటలు సాగుకావలసిన భూములలో వ్యాపార పంటలు సాగుచేయడం జరుగుతున్నది; ఆహారంపంటలు పండుతున్న భూములను వ్యాపారపు పంటలకు మార్చివేయడంకూడా వున్నది.

ఈ కారణాలన్నిటిదృష్ట్యా వ్యవసాయరంగాన్ని సువ్యవస్థితం చేయవలసి వున్నది. అందుకు తాత్కాలిక ఉపశమనాన్ని చేకూర్చే ఆలోచనలతోపాటు దీర్ఘకాలికమైన ఆలోచనలు, పథకాలుకూడా అవసరమౌతున్నాయి. అందుకు డా॥ సెన్ సూచించినమార్గం ఆచరణయోగ్యంగానే కనిపిస్తుంది.

రాజధానిలో రేషనింగ్ ఉండదు

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 3: రాష్ట్ర రాజధానిలో చట్టబద్ధమైన రేషనింగ్‌ను ప్రభుత్వము అమలు జరుపవలచలేదని నేడు శాసనసభలో హర్షధ్వానాలమధ్య ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

నేడు శాసనసభలో ఆహార సమస్యపై ప్రతిపక్షాల విమర్శకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రిపై ప్రకటన చేశారు.

గుంతకల్ రైల్వేడివిజన్ వృద్ధి: గూడ్స్‌రైళ్లకు డీసెల్ ఇంజన్లు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

సరకు రవాణా చేయడంలో గుంతకల్ రైల్వే డివిజన్ ఎంతో అభివృద్ధి సాధించింది. గత శతాబ్దిలో 15 సంవత్సరాలపాటు బళ్లారివరకు బ్రాడ్‌గేజ్ ఉండేది. కాని 1886 లో ఈ లైనును మద్రాసు, దక్షిణ మహారాష్ట్ర రైల్వే కంపెనీకి స్వాధీనం చేసే తరుణంలో అకస్మాత్తుగా దీనిని మీటర్‌గేజ్‌గా మారివేశారు. మరల బళ్లారికి బ్రాడ్‌గేజ్ రావడానికి సుమారు శతాబ్ది పట్టింది.

గుంతకల్లును బళ్లారివీధులుగా హొస్పేటతో బ్రాడ్‌గేజుతో కలిపే రు. 6 కోట్ల వ్యయాన్ని సూతపరంగా ఇప్పుడు అమల్ చేస్తున్నారు. ఇది ఒక్కే సంవత్సరం పెట్టుబడుకు పూర్తి కావచ్చు. ఈ పనిని 1962 లో ప్రారంభించారు. ఈ లైను పొడవు సుమారు 72 మైళ్లు.(115 కిలోమీటర్లు) దీనిలో గుంతకల్—హగరి మధ్య 22 మైళ్లవరకు ఈ లైనునుపేసి, గత జూన్‌లో ఈ లైనుపై రైళ్లను నడపడం ప్రారంభించారు. ఈ 72 మైళ్ల లైను వేయడానికి అధికారులు, కార్మికులు ఎంతో శ్రమపడవలసి వస్తున్నది. పెద్ద వంతెనలను 25 ను కట్టవలసి వచ్చింది. వీటిలో 16 పూర్తి అయ్యాయి. చిన్న వంతెనలను 191 ను కట్టవలసి ఉంది. వీటిలో 180 పూర్తి అయ్యాయి. ఈ లైను ద్వారా బళ్లారి ప్రాంతంనుంచి ముడి ఇనుప ఖనిజం ప్రధానంగా ఎగుమతి అవుతుంది. హోస్పేట, కరిగనూరు, పాపినాయకనహళ్ళి, గడిగనూరు, తోర్నగల్లు, బళ్లారి, బళ్లారి కంటోన్మెంట్ స్టేషనులు ప్రధానమైనవి.

ఈ వంతెన అన్నిటికీనూ హగరి వంతెన ప్రధానమైనది. ఇప్పటికి 39 స్తంభాలపై కట్టడం పూర్తయింది.

ఈ ప్రాంతంనుంచి ప్రస్తుతం ఏడాదికి ఐదారు లక్షల టన్నుల ముడి ఇనుప ఖనిజం ఎగుమతి అవుతోంది. క్రొత్త లైను నిర్మాణం పూర్తికావడంతో సాలీనా ఇరవైలక్షల టన్నుల ఖనిజాన్ని ఎగుమతి చేయవచ్చు.

ఈ లైనును హోస్పేట వరకే పరిమితం చేసినప్పటికీ, దీనిని హూల్గోవా, హుబ్లీల వరకు పొడిగించవలసిన అవసరం ఉన్నదని కేంద్ర ప్రభుత్వానికి నచ్చజెప్పడం జరిగింది. హోస్పేట—లోండమధ్య ప్రాథమికపద్ధతిగా రైల్వే బోర్డు ఇటీవలనే ఉత్తర్వులు చేసింది. మిరాజల్‌లోండ హూల్గోవా, హుబ్లీల మధ్య మీటర్‌గేజీని బ్రాడ్‌గేజుగా మార్చే విషయమై సర్వే కూడ పూర్తయింది. ఈ మార్గంపేస్తే, బళ్లారిలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు అవకాశాలు బాగా ఉంటాయని భావించబడుతోంది. ఇక్కడినుంచి ఇనుమును మార్మాగోవా రేవుకు పంపి, ఆ రేవునుంచి జపాన్‌కు రెచ్చుకొనేందుకు ఇది వీలు కలిగిస్తుంది.

బళ్లారి ప్రాంతంనుంచి గత సంవత్సరం 2,26,619 టన్నులు, 63—64 లో 20,22,965 టన్నులు ఎగుమతి అయింది. 1959—60 లో సుమారు 12 లక్షల టన్నులు మాత్రం ఎగుమతి అయింది. ఈ ఇనుముకు జపాన్‌లో మంచి మార్కెట్ ఉంది. మన దేశంలో ఇక్కడ లభించే ఖనిజంలో అధిక ఇనుము ఉన్నదంటారు.

ఈ ఖనిజ ఎగుమతికి రైల్వేవారు ఎన్నో విధాల్ల సదుపాయాలను కలుగజేశారు. ఇంతకుముందు మద్రాసు రేవుకు మాత్రమే ఈ ఖనిజం సంపేవారు. దాని గత 10 సంవత్సరాలలోను అరు రేవులకు పంపుతున్నారు.

ఈ రీతిని బ్రాడ్‌గేజ్ నిర్మాణంతో పాటు, సరుకు, మరింత వేగంగా రవాణా చేయడానికి వీలుగా గుంతకల్ డివిజన్‌లోను, దీనికి ప్రక్కగాఉన్న డివిజన్‌లలోను దక్షిణ రైల్వేవారు డీసెల్ ఇంజనులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఇంజనులవల్ల ఎక్కువ రోడ్‌తో దూర ప్రదేశాలకు రైళ్లను సులువుగా తీసుకుపోవచ్చు. ఈ ఇంజనులవల్ల బొగ్గు, నీటి ఉపయోగం చాలా తగ్గడవేరాక, ఎంతో కాల వ్యవధి కలిసి వస్తుంది. 500 మైళ్లవరకు ఈ ఇంజన్ ఎలాంటి అవసరాలూ లేకుండా ప్రయాణం చేయగలదు. హూమూలు అవిరి ఇంజన్‌లకన్నా సుమారు రెండు రెట్లు వేగంతో ఈ ఇంజనులు ప్రయాణం చేస్తాయి. ఆ ఇంజన్‌లు కన్నా ఇవి ఒకటిన్నర రెట్లు బరువుగల లాగంపు. బ్రాడ్‌గేజు, డీసెల్ ఇంజన్ ఖరీదు సుమారుగిరు. 14 లక్షలు. మీటర్‌గేజ్ ఇంజను ఖరీదు రు. 8 లక్షలు. అయితే దీనికి సాలీనా అయ్యే ఖర్చు చాలతక్కువ, మద్రాసు—బొంబాయి, విజయవాడ—మద్రాసు, మద్రాసు—బంపకోట మార్గాలలో సరుగా నడవే గూడ్స్‌బండ్ల వేగాన్ని అధికంచేసే ఉద్దేశంతో గుత్తి కేంద్రంగా ప్రయాణంచేసే త్రూ గూడ్స్ బండ్ల వినియోగార్థం దక్షిణ రైల్వేకు మొదటి దఫాగా 36 డీసెల్ ఇంజన్‌లను కేటాయించారు.

ఈ ఇంజన్‌లను ఏర్పాటు చేయడానికి గుత్తిని ఎంచడానికి కారణాలు లేకపోలేదు. గుత్తిలో మంచి వాష్‌టరింగ్‌యార్డ్ ఉంది. ఇక్కడ విద్యుత్ ఏర్పాటుంది. బొంబాయి మద్రాసుల మధ్య గూడ్స్ బళ్లు ప్రయాణం చేసే మార్గంలో ఇది ఉంది.

గుత్తి స్టేషన్‌లో ఇదివరకుగల ఆవిరి ఇంజన్‌ల షెడ్‌కు కొన్ని మార్పులుచేసి, డీసెల్ షెడ్‌గా మార్చారు. ఇక్కడ ఈ ఇంజన్‌ల భారీ మరమ్మత్తులకు తగిన పటుపాయాల సన్నటివి కలుగచేశారు. డీసెల్ ఇంజన్‌లను ఉపయోగించడంవల్ల సుమారు 75 ఆవిరి ఇంజన్‌లకు ఈ డివిజన్‌లో పని తగ్గింది. అందువల్ల వీటిలో 52 ఇంజనులను రాయచూర్, నందలూరు, 12 గుంటూరు షెడ్‌కు, మిగిలిన వాటిని ఇతర డివిజన్‌లకు పంపించారు.

గుత్తి స్టేషన్‌లోని డీసెల్ షెడ్‌లో ఇంజన్‌లను పరిశీలించేందుకు మూడు గోతులు, ప్లాట్‌ఫారములు, క్రేన్, ఇంధనం ఏర్పాటు, అండర్ గేర్ పరిశీలనకు గోతులు, స్టోర్స్, నీటి వడపోత యంత్రం, ఫీల్డ్ లేబొరేటరీ, బాటరీ ఛార్జింగ్ వికర్యాలున్నాయి. ఈ షెడ్ నిర్మాణపు పని 1963 మార్చిలో ప్రారంభించారు. డిశంబరులో పూర్తయింది.

గుత్తి బ్రాడ్‌గేజ డీసెల్ షెడ్ విస్తీర్ణం మొత్తం 8 ఎకరాలు. దీనిలో మెయిన్ షెడ్ ప్రత్యేకంగా 33,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో కట్టబడింది. షెడ్ నిర్మాణానికి మొత్తం రు. 33 లక్షల 80 వేలు ఖర్చు అయింది. మెయిన్ షెడ్‌కు రు. 893 వేలు వ్యయం అయింది. ఈ షెడ్‌కు ప్రక్కనే ఆఫీసులను ఏర్పాటు చేశారు. ఇందుకు రు. 225 వేలు, ఇంధన టాంక్‌కు రు. 130 వేలు, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఖర్చులు రు. 805 వేలు, మెకానికల్ ఇంజనీరింగ్ ఖర్చులు రు. 585 వేలు అయింది.

ఇక పోతే గుంతకల్ మీటర్‌గేజ షెడ్ ఉంది. బ్రోణాచలం—చెంగంకూరు,వెల్లెసూరు హూల్గోవా—హుబ్లీ—తాడేపల్లి మార్గాలలో గూడ్స్ బండ్ల వేగాన్ని హెచ్చించేందుకు గుంతకల్‌లో ప్రథమ దశగా 40 డీసెల్ మీటర్‌గేజ ఇంజనులను ఏర్పాటు చేశారు. ఈ ఇంజనులను వెలకొల్పడంవల్ల వివిధ షెడ్స్‌లోని సూరుకుప్పైగా అవిరి ఇంజనులకు పని తగ్గిపోతుంది. గుంతకల్ స్టేషన్‌లోనే 72 ఇంజనులు ఉండిపోతాయి. అందువల్ల ఇక్కడి అవిరి ఇంజనుల షెడ్‌ను మార్చి డీసెల్ షెడ్‌గా రూపొందించే వీలు లేక పోయింది. ఇక్కడ ప్రత్యేకంగా కట్టిన డీసెల్ షెడ్‌లో గుత్తి షెడ్‌లో మాదిరిగా అన్ని వికర్యాలూ ఉన్నాయి. ఈ షెడ్ నిర్మాణం 63 సంబరులో ఆరంభమై 1964 జూన్‌కు పూర్తి అయింది.

ఈ షెడ్ ఉన్న ప్రాంతం గోయిగా ఉన్నందున సుమారు ఆరడుగుల ఎత్తువరకు దీనిని పూడ్చవలసి వచ్చింది.

గుంతకల్ డీసెల్ షెడ్ నిర్మాణానికి రు. 45 లక్షల 92 వేలు ఖర్చు అయింది. ఈ షెడ్ విస్తీర్ణం 35 వేల చదరపు అడుగులు. దీనికి ప్రక్కనే ఆఫీసులను ఏర్పాటు చేశారు.

ఆమెరికానుండి దిగుమతి చేసికొన్న 42 బ్రాడ్‌గేజి ఇంజనులు, వారణాశిలోని డీసెల్ లోకోవర్క్స్‌లో తయారయిన 5 ఇంజనులు గుత్తి షెడ్‌లో ఉన్నాయి. ఈ ఇంజనులు ఒక్కొక్కటి 2400 హార్స్‌పవర్‌వి. బరువు 110 టన్నులు. ఈ షెడ్ లో మొత్తం 310 మంది పని చేస్తున్నారు.

గుంతకల్ మీటర్‌గేజ షెడ్‌లో మాంట్రియల్ లోకోవర్క్స్ నుంచి దిగుమతి చేసికొన్న 1200 హెచ్. పి. ఇంజనులు 37 ఉన్నాయి. దీని బరువు 70 టన్నులు. ఈ షెడ్‌లో మొత్తం 250 మంది పని చేస్తున్నారు.

ఈ షెడ్‌కు అనుబంధంగా డీసెల్ ఇంజన్‌లను నడపడంలోను, మరమ్మతులు చేయడంలోను శిక్షణయిచ్చే పాఠశాల ఉంది. దీనిలో 'మోడల్' రూపంలో అన్ని పరికరాలను ఏర్పాటు చేశారు. దక్షిణ రైల్వేలో ఇలాంటి శిక్షణ యిచ్చే పాటశాల ఇది ఒక్కటే. ఇక్కడ శిక్షణ పొందేవారు 45 మంది ఉండే నిమిత్తం వసతి గృహాన్ని కూడ నిర్మించారు.

రెండు డీసెల్ షెడ్. అధికారులంతా ఎంతో పరిశుభ్రంగా ఉంచారు. ఇందుకు కారకుడయిన డివిజన్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ రిబోరో అభినందనీయులు.

ఈ డివిజన్‌లో ఈ క్రింది ఉద్యోగులు పని చేస్తున్నారు. శ్రీ డి. ఎం. నటరాజన్—డివిజనల్ సూపరింటెండెంట్, శ్రీ టి. ఎం. రంగాచారి—డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్, శ్రీ ఎస్. జి. అయ్యర్—డివిజనల్ ఇంజనీర్, (డీసెల్ షెడ్ నిర్మాణం) శ్రీ ఆర్. రిబోరో—డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ ఎల్. శింగేజన్—అసిస్టెంట్ ఇంజనీర్ (స్పెషల్ వర్క్స్)

గుంతకల్—హోస్పేట క్రొత్త బ్రాడ్‌గేజ నిర్మాణములో శ్రీ సి. కృష్ణరాజు, చీఫ్ ఇంజనీరు, శ్రీ కె. ఎ. జాకోబ్, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (నిర్మాణం), శ్రీ ఎల్. కృష్ణమూర్తి శ్రీ వి. షణ్ముగం—ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, శ్రీయుతులు ఎ. వి. శ్రీనివాసన్, ఎం. డి. డి, ఎస్. ఆర్. గోపాలకృష్ణ అసిస్టెంట్ ఇంజనీర్లు.

ఆలయాలకు ధర్మకర్తల సంఘాలు

మంత్రి వివరణ

హైదరాబాద్, డిసెంబరు 1: భద్రాచలం దేవస్థానానికి ఒక ధర్మకర్తల సంఘాన్ని నియమించ ప్రభుత్వం ఆలోచిస్తోందనీ, శ్రీశైలానికి ధర్మకర్తల సంఘం ఏర్పాటైందనీ దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఇవాళ విధాన పరిషత్తులో శ్రీ కూర్మాచార్యులకు సమాధానంగా చెప్పారు.

భద్రాచల ఆలయ పునర్నిర్మాణం ఆగమశాస్త్రానుసారం జరగాలని ప్రభుత్వం వండితులను సంప్రదించి చెప్పారనీ సత్యాగ్రహం విషయం పత్రికలలో మాత్రమని చెప్పారు.

గోదావరి బరాజ్ సమస్య పరిశీలన

—మంత్రి శ్రీ ఎ. సి. హామీ

హైదరాబాద్, నవంబర్ 30: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పి. డబ్ల్యు. డి, మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఇవాళ శాసనపరిషత్తులో ఒక ప్రశ్నకు సమాధానముగా గోదావరి బరాజ్ ధవళేశ్వరం దగ్గర కట్టాలా, పోలవరందగ్గర కట్టాలా అనే విషయం పరిశీలనలో ఉన్నదనీ, పోలవరం దగ్గర బ్యారేజి కడితే విశాఖకు మంచినీటి సరఫరా విషయం గూడ పరిశీలించబడుతుందనీ. కేంద్ర ప్రభుత్వం ఈనందర్భంలో సర్వహంశముల పరిశీలనకు ఒక ప్రవీణుల సంఘాన్ని నియమించిన దని చెప్పారు.

గోదావరిపై బరాజ్ నిర్మాణం ప్రభుత్వ పరిశీలనలో వున్నదనీ, చీఫ్ ఇంజనీరు ఇందుకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తున్నారనీ, బ్యారేజ్‌పై వంతెన నిర్మాణంగూడా ప్రత్యామ్నాయ ప్రతిపాదనలో ఒకటి అని పి. డబ్ల్యు. డి మంత్రి శ్రీ సుబ్బారెడ్డి శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం ప్రశ్నకు బదులుగాచెప్పారు. కలకత్తా, మద్రాసు ప్రధాన రహదారిమార్గమున మన రైలు రోడ్డువంతెన విడిగాకటితేమంచిదనీ, బ్యారేజ్‌పై వంతెన ప్రతిపాదనలను విడిగా పరిశీలించాలనీ, పరిశీలింపబడుతున్నవని చెప్పారు.

పి, డబ్ల్యు డి మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి శ్రీ సుబ్రహ్మణ్యంకు బదులు చెబుతూ నాగార్జునసాగర్‌వద్ద సిమెంటు, రాగితీగె, యంత్రాల విడిభాగాలు, విద్యుచ్ఛక్తి, నలగరాల స్వల్ప దొంగతనాలు జరిగినవనీ, అంత పెద్ద బ్రహ్మాండమైన ప్రాజెక్టు నిర్మాణంలో అది చెప్పతగినవని గాదనీ అన్నారు. రోజుకు లక్ష రూపాయల విలువగల పరికరాలు ఇన్వాడబడుతున్నవనీ, పోలీసులు, ప్రాజెక్టు అధికారులు వేరస్థులను పట్టుకొని తగుదర్యాప్తీ సుకున్నారనీ కోర్టులలో శిక్షగూడా పడినదనీ చెప్పారు. సూపర్వయిజరు కానదగిన పరికరాల బాబితాలు నాణ్యప్రమాణాలు తయారు చేసి అసిస్టెంటు ఇంజనీరు ఆమోదించిన స్టోర్సు నుంచి పరిధరాల తీసుకుంటారన్నారు. స్టోర్సు నుంచి కంట్రాక్టర్లకు సరసరి ప్రేమఉపదార్థాలు ఇవ్వబడవనీ, నిబంధనలలో ఉపహరింపబడిన ప్రకారం ఇవ్వబడతాయనీ, అవి సరిగ్గా ఉపయోగించేది, లేదీ పై అధికారులు తనిఖీచేస్తూ ఉంటారనీ మంత్రి తెలిపారు.

తోటమాలీలు, రాత్రి కాపలాదారుల జీతాలు పెంచేవిషయం పరిశీలనలో ఉన్నదనీ, త్వరలోనే ఉత్తర్వు నివ్వబడగలదనీ వందలాది రాజ్యమంత్రి డా॥ ఎం. లక్ష్మీ నర్సయ్య శ్రీ కూర్మాచార్యులకు సమాధానంగా చెప్పారు.

సహకారమంత్రి శ్రీ తోట రామస్వామి శ్రీ ప్రసాదరావుకు సమాధానంగా శ్రీకాకుళం జిల్లాలోను లక్ష్మీపురం వ్యవసాయ సహకార క్షేత్రమునకు బంజరుభూమి ఎమో ఇవ్వలేదనీ, సైన్యంనుంచి తిరిగివచ్చినవారికి భూములు కేటాయించవలసి ఉంటుందనీ చెప్పారు.

చెరుకు పరిశోధన కేంద్రాలలో మేస్త్రీల జీతాలు పెంచేవిషయం పరిశీలనలో ఉన్నదని శ్రీ పి. గోవిందరాజులు వ్యవసాయమంత్రి బదులు చెప్పారు.

శాసనపరిషత్తు

హైదరాబాద్, నవంబరు 30: రెవెన్యూ శాఖామంత్రి శ్రీ నూకలరామచంద్రారెడ్డి, ఆంధ్రప్రదేశ్ గ్రామంలో భూదానబిల్లు పరిశీలనసంఘనివేదికను శాసనపరిషత్తుకు ఇవాళ నివేదించారు.

శ్రీ శేలం సిద్ధారెడ్డి, ప్రభుత్వనాగార్జునాల పరిశీలకసంఘనాల్లో నివేదికను శాసనపరిషత్తుకు ఇవాళ సమర్పించారు.

పెమ్మరాజు వెంకట్రావు, వెంకటసరసింహారావు, చీకటివరశుర్రాం నాయుడుగారల స్థానే 1965 మార్చి 31 వరకు పాక్కులసంఘంలో ఏర్పడిన ఖాళీలకు ఎన్నిక జరపడానికి దరఖాస్తులు వెయ్యవలసిన తేదీ తర్వాత ప్రకటిస్తామని సభాధ్యక్షులు ప్రకటించారు.

ఒరిస్సా - బెంగాల్ ఆహారమండలం రద్దు

భువనేశ్వర్, డిశంబర్ 3: 1959 లో ఏర్పాటు చెయ్యబడిన పశ్చిమ బెంగాల్—ఒరిస్సా ఆహారమండలము రద్దుచేయబడినదని, ఒరిస్సా రాష్ట్రము ప్రత్యేక ఆహారమండలంగా ఏర్పాటు చేయబడినదని ఒరిస్సా సమ్మేళనమంత్రి శ్రీ నీలమణి రవుతుయ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ పరికే ఆహారధరలు నిర్ణయించబడిన బడినవనీ, రాష్ట్రానికి సరిహద్దులకు 5 మైళ్ల లోపు ప్రాంతాలకు బియ్యం, పప్పు రవాణా చెయడాన్ని నిరోధించేదుకు జాగ్రత్తవహించడమైనదనీ ఆయన చెప్పారు.

దినపలం

4-12-1964 శుక్రవారం
[శకనం॥1886 మార్గశిరమాసం 13]

మేషం:
(అశ్వి, భర, కృ 1 పా)
ఈ దినం కూడా బాగా ఉంటుందని ఆశించడానికి అవకాశం లేదు. కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రావచ్చును. కోర్టు వ్యవహారాల్లో చికాకులు రాగల సూచనలు ఉన్నాయి. ప్రయాణాల వలన నష్టం రావచ్చును. భరణీ నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉండవచ్చును.

వృషభం:
(కృ 2, 3, 4 పా, రోహి, మృ 1, 2 పా)
వృత్తిలో కన్పించే సూచనావకాశాం కోసం ప్రయత్నించడంవలన వ్యయ ప్రయాసలు గురికాగలరు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. బంధువుల వ్యవహారాల్లో అనుకూలమైన వార్తలను వింటారు. వివాహ కాలక్షేపాల్లో పాల్గొంటారు. కృత్తికా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం మిక్కిలి అవసరం.

మిథునం:
(మృ 3, 4 పా, ఆర్ద్ర, పున 1, 2, 3 పా)
వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితులు ఏర్పడవచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు సామాన్యంగా ఉంటాయి. పాటవరితో మాట పట్టింపులు రాగల సూచనలు ఉన్నాయి. పునర్వసూ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

కర్కాటకం:
(పున 4 పా, పుష్య, శ్లే)
భారీ యత్నాలు చేసే వ్యాపారాల్లో ప్రోత్సాకరమైన పరిస్థితులు ఏర్పడుతాయి. వృత్తిలో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. సాహిత్యకారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. దైవ కార్యాలు నెరవేరుతాయి. శ్లేషా నక్షత్ర జాతకులకు మాత్రం అంత బాగా ఉండక పోవచ్చును.

సింహం:
(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)
ఆర్థికంగా సామాన్యంగా ఉన్న వృత్తి వ్యాపారాల్లో గౌరవం బాగా ఉంటుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో నూతన నావకాశాలు లభించవచ్చును. ఉద్యోగంలో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఇప్పుడు ఫలించవచ్చును. పుబ్బా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కన్య:
(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)
వృత్తి వ్యాపారాలు అనుకూలంగానే కన్పించినా, టీ వ్యవహారంలోను టీదారుల పాటు తగదు. డబ్బుకు సంబంధించిన వాగ్దానాలు చేయడం వలన ముప్పుందు ఇబ్బందులు కలగవచ్చును. కుటుంబ కార్యక్రమాల్లో కొన్ని మార్పులు వస్తాయి. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం మిక్కిలి అవసరం.

తుల:
(చి 3, 4 పా, స్వాతి, విశా 1, 2, 3 పా)
వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంచెం లాభించవచ్చును. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. కుటుంబ సంతోషం లభిస్తుంది. స్వాతీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉండవచ్చును.

వృశ్చికం:
(విశా 4 పా, అనూ, జ్యే)
వృత్తి వ్యాపారాల్లో ప్రయోజనం గల సమాలోచనలు జరుపుతారు. ఆర్థిక వ్యవహారాల్లో విశేషమైన అనుకూలతను ఆశించడానికి అవకాశం లేదు. స్త్రీవాస్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. అలంకార వస్తువులు కొంటారు. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

ధనుస్సు:
(మూల, పూ షా, ఉషా 1 పా)
ఇంతవరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే కొంచెం ప్రతికూలత ఏర్పడవచ్చును. వ్యాపారంలో ఇతరుల మీద ఆధారపడడం వలన నష్టం రావచ్చును. మిత్రుల వ్యవహారాల్లో శ్రమకు గురికాగలరు. కుటుంబంలో భేదాభిప్రాయాలు రావచ్చును. పూర్వాషాఢ నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉండవచ్చును.

మకరం:
(ఉషా 2, 3, 4 పా, శ్రవ, ధని 1, 2 పా)
వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగడం వలన ఆదాయం పెరగడానికి అవకాశం ఉంది. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. శుభకార్యాల విషయంలో మీ ఆలోచనలకు ఆటంకాలు రావచ్చును. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం:
(ధని 3, 4 పా, శత, పూభా 1, 2, 3 పా)

ప్రమోషనులలో పక్షపాతం

ప్రతిపక్ష ఆరోపణలకు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి సమాధానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 2:

పబ్లిక్ వర్క్స్ శాఖలో ప్రమోషనుల విషయంలో పక్షపాతం చూపిస్తున్నట్లు ప్రతిపక్షం చేసిన ఆరోపణలను నేడు మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి పూర్తిగా ఖండించారు.

అవిశ్వాసతీర్మానముపై మాట్లాడుతూ ఆరోపణలు అన్న నిరాధారములని ఆయన చెప్పారు.

కొంతమంది ఇంజినీర్ల ప్రమోషన్‌గూర్చి చెపుతూ శ్రీ సుబ్బారెడ్డి ఇలా అన్నారు: "ప్రతిపక్షసభ్యులు ఉదహరించిన నాగార్జున సాగర్ డాము చీఫ్ ఇంజినీరు శ్రీ ఎ. ఏ. రంగనాథస్వామి డాముల నిర్మాణములో ప్రపంచ ప్రముఖులలో ఒకరు. మంచి అర్హతలుగలవారు. తుంగభద్రడాము వగైరాల నిర్మాణములో వారికి పూర్తి సంబంధమువుంది. (నానాకాలపు చదువులో ప్రతిపక్షము నాయకుడు గావచ్చు కాని చీఫ్ ఇంజినీరు కావాలంటే విద్యార్హతలు, అనుభవము, సమర్థతవుండాలి (నవ్వు) కోసీ ప్రాజెక్టుకు శ్రీ రంగనాథస్వామిని నియమించాలనిగా భారతప్రభుత్వమువారు అడిగారు. కాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిని విడుదల చేయుతలమని చెప్పింది. ఇదేవిధంగా శ్రీ కృష్ణారెడ్డి, ఆయన సీనియర్ ఇంజినీరు. కృష్ణా పశ్చిమగోదావరి, వరంగల్లు, జిల్లాల్లో వివిధ హోదాల్లో చక్కగాపనిచేశారు. భారతదేశములోని ఉత్తమ ఇంజినీర్లలో ఆయన ఒకరు. చీఫ్ ఇంజినీరుగా శ్రీ కృష్ణారెడ్డి నియామకాన్ని విమర్శించినవారి వారి సమర్థతగూర్చి పై జిల్లాల ప్రజలను అడుగవలసిందిగా కోరుతున్నాను. మంత్రికి బంధువైనంతమాత్రాన ఇంజినీరును శిక్షించడము న్యాయంకాదు."

నెల్లూరుజిల్లాలో తమ కుమారునికి వాటావున్న ఎనామెల్ పరిశ్రమకోసము తాము బస్సన్ వెళ్లలేదని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారు.

"ఈ చిన్న పరిశ్రమకోసము అంతదూరం వెళ్ళవసరములేదు, పిడుగురు భాగస్వాములలో నా కుమారుడు ఒకడు. మేనేజింగ్ భాగస్వామికూడా కాదు. రామగుండంలో 200 మెగావాట్ల థర్మల్ కేంద్రమును స్థాపించి రాష్ట్రానికి తోడ్పడుతున్న డా. ధర్మతేజా ఆ హోదా మీద వెళ్లాను. ఆతరువాత ప్రయాణఖర్చు మీద టాంకరు ప్రారంభోత్సవానికి అక్కడ వుండిపోయాను. వాస్తవము ఇల్లా వుండగా ప్రతిపక్షము వ్యక్తిగత ఆరోపణలకు దిగడము వారి అల్పబుద్ధి వెల్లడి అవుతోంది." అని పబ్లిక్‌వర్క్సు మంత్రి అన్నారు.

చివరికి ప్రతిపక్షమువైపు తిరిగి శ్రీ సుబ్బారెడ్డి ఇలా చెప్పారు: "మీల్లాంటి నిరాధారమైన ఆరోపణలద్వారా నన్ను కింద పరచజాలరు. మీ అల్పత్వమే బయట పడుతుంది. నేను ఒక పోదాము అందుకున్నాను. నెల్లూరు పురపాలకసంఘానికి చైర్మన్‌గా వున్నాను. అన్నాళ్లు చైర్మన్‌గా వుండటం నామాన్యమైన విషయంగాదు. ఈ ఎత్తులవల్ల మీరు ఎవరిని నమ్మించలేకపోగా మీ అల్పత్వమును ప్రదర్శించుకుంటున్నారు. మీ ఉపన్యాసాలు గ్యాలరీలో వున్నవారికోసముగాని సభ్యుల కోసముగాదని తెలుసు."

మంత్రి సమాధానము ఇవ్వడము పూర్తికాగానే కాంగ్రెసుసభ్యులు హర్షధ్వానాలు చేశారు.

శ్రీ పిల్లలమర్రి కృష్ణాజిల్లాలో ఒక అద్భుతమైన" ప్రాజెక్టుగూర్చి ప్రస్తావించి దానిని మంత్రి అంటే నేను మంజూరు చేయలేదని ఆరోపించారు. ఆ "అద్భుతమైన పథకము" విలు రు. 1.12 లక్షలు. అందువలన అది మంత్రివరకు రాలేదు. దానిని మంజూరు చేసే అధికారము సూపరింటెండింగ్ ఇంజనీరుకు వుంది. ఈ పథకముద్వారా 132 యుకరాలు సాగు అవుతాయి. ఇందు ఇప్పటి ఆయకట్టు 30 యుకరాలుకూడా చేరి వుంది. అంటేగాదు దీని నిర్మాణమువల్ల 25 యుకరాల మాగాణిభూమి. ఒక నష్టకము, ఒక బావి మునిగిపోతాయి. చివరికి ఈ "అద్భుతమైన" ప్రాజెక్టువలన కిషరుగా 74 యుకరాలకు లాభిస్తుంది, దానినిగూర్చి శ్రీ పిల్లలమర్రి అంతగా చెప్పడము వింతగా వుంది."

"ఇంతవరకు ఒక్క మైనరు ఇరిగేషన్ పథకమునకు మంజూరు నిరాకరించలేదు. మైనరు ఇరిగేషన్ పథకము తమముందుకు వచ్చినప్పుడు అది ఏ ప్రాంతానికి చెందినదనేదికూడా చూడకుండా కళ్లుమూసుకొని సంతకము పెట్టాను" అని శ్రీ సుబ్బారెడ్డి కొంచెము ఆవేశములో చెప్పడంచారు.

కృష్ణాజిల్లాలో ఒక పథకముగూర్చి కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులమధ్య వివాదము వచ్చినప్పుడు అప్పుడు ప్రతిపక్షము నాయకులు శ్రీ పి. సుందరయ్యగారి అభిప్రాయాన్ని సమర్థించి వారు చెప్పిన పథకమును మంజూరుచేసేటట్లు మైనరు ఇరిగేషన్‌కు సంబంధించినంతవరకు (గూవు రాజకీయాలు, పార్టీ రాజకీయాలను అడ్డం రానివ్వలేదని శ్రీ ఎ. సి. చెప్పారు. శ్రీ సుందరయ్యగారు చెప్పింది న్యాయంగా, సబబుగా వున్నట్లు తోచినందున వారి వాదమును అంగీకరించామని ఆయన అన్నారు.

"తమ (ఎ. సి.) అల్లునికి లాభిస్తుందనే ఉద్దేశంతో గూటాల ఎత్తిపోతల స్కీమ్‌ను మూడు భాగాలుగా చేసేటట్లు ఆరోపించబడింది. నా అల్లునికి ఈ పథకముక్రింద పెంబు భూమి వున్నట్లు శ్రీ నాయిలాలరుజువుచేస్తే మంత్రిపదవికి రాజీనామా ఇచ్చితాను. లేకపోతే నా విలాల రాజీనామా ఇవ్వాలి" అని పబ్లిక్‌వర్క్సు మంత్రి కొంత ఉద్రేకముతో చెప్పారు.

పథకముపై విభజించుటకు కారణములు వివరిస్తూ పబ్లిక్‌వర్క్సు మంత్రి ఇలా చెప్పారు: 'గూటాల పంపింగ్ కేంద్రం మధ్యరకం ప్రాజక్టు వ్యయంతో కూడుకున్న పని. త్వరగా పూర్తిచేయాలనే ఉద్దేశ్యముతో మూడుభాగాలుగా విభజించి మైనరు ఇరిగేషన్ పథకముగా అమలుజరుపదలచాము ఇందులో దోషమేమున్నదో చెప్పవలసిందిగా సభ్యులను కోరుతున్నాను.

ప్రమోషనుల విషయంలో బంధుప్రీతికి సంబంధించిన ఆరోపణగూర్చి మాట్లాడుతూ శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఒక్కొక్క కేసును సవివరముగా వివరముచేశారు

పబ్లిక్‌వర్క్సు మంత్రి ఇలా అన్నారు: 1958 లో కొంతమంది ఉద్యోగులు సీనియారిటీని నిర్ణయిస్తూ ఒక జి. ఓ జారీఅయింది. కొంతమంది ఉద్యోగులు పి.డబ్ల్యు. డి. నుండి రవాణాశాఖ క్రిందకువెళ్లి మళ్లా తిరిగి వచ్చారు. ఈ ఉద్యోగులే రివిసీనియారిటీ గూర్చి అప్పీలు చేసుకున్నారు. సమగ్ర పరిశీలనానంతరం ఒరిజినల్ సీనియారిటీని పునరుద్ధరిస్తూ వుత్తర్వు చేయబడింది. పి. డబ్ల్యు. డి.లో ఇంకా సిబ్బంది కొరత వుంది. అందువలన ప్రభుత్వము కొద్దిమంది ఇంజినీర్లను పి. డబ్ల్యు. డి.కి తాత్కాలికంగా రవాణాశాఖను కోరింది.

బస్సుతో 'వాన్' ఢీకొని ఒక స్త్రీ మరణం

7 గురికి గాయాలు

సేలం, డిశంబరు 1: విన్నపాయంత్రం ఈ మధ్యవంలోని అరియనూర్‌దగ్గర ఒకవేన్ బస్సుతోఢీకొని వేన్‌లో ప్రయాణంచేస్తున్న ఎనిమిదిమంది స్త్రీలు గాయపడ్డారు. డ్రైవరు విడ్డరూకూడా గాయపడ్డారు. వేన్ నైవేలి నుండి కోయంబత్తూరు వెళ్తూ ఉండెను.

గాయపడినవారి నందరిని ప్రభుత్వ హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రిలో చేర్చారు. వారిలోఒకామె నైవేలి లిగ్నైట్ కార్పొరేషను ఆర్థిక సలహాదారు శ్రీ ఆర్. ఏ. రంగా భార్య శ్రీమతి పద్మారంగా ఆస్పత్రిలో మరణించారు.

మిగిలినవారిని వేటి ఉదయం నైవేలి ఆస్పత్రిలో చేర్చారు.

వేన్ డ్రైవరుపై కేసు నమోదు చేయబడింది.

హైదరాబాదు, డిశం 2: ఎవరికి ఎంత అప్పుఇచ్చారదీ తెలుపడం ఏదైనా వాణిజ్య సంప్రదాయంకాదని పెట్టుబడుల సంస్థలు భావిస్తున్నవని అర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు. ప్రభుత్వ పెట్టుబడిసంస్థ 1962 జూలై నుండి1963 జూన్‌వరకు 42 కంపెనీలకు రు. 9645770 మంజూరు చేసిందని తెలిపారు.

అవసర సామగ్రి సవరణ బిల్లు

అర్డినెన్సుస్థానే లోక్‌సభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, డిశం 1: క్రిందటినెల రష్యా పతి జారీచేసిన అవసర వస్తువుల (సవరణ) అర్డినెన్సు బదులు పార్లమెంటు చట్టాన్ని తీసుకురావటానికి ఒక బిల్లు నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టబడింది.

నవంబరు 5 వ తేదీన జారీ చేయబడిన ఈ అర్డినెన్సు ఆహార వస్తువులు, ఇతర అవసర వస్తువుల సరఫరా, పంపిణీలకు సంబంధించిన చేరమ్మలను అవ్యవస్థకు విరాంచటానికి, ఈ వస్తువులకు నిర్ణయించబడిన ధరలు అమలు చేయబడేటట్లు చూడటానికి పిలిస్తున్నది.

ఈ బిల్లుపేరు అవసరవస్తువుల (సవరణ) బిల్లు. కొత్త శాసనం 1966 ఆఖరువరకు అమలులో ఉంటుందని ఈ బిల్లు తెలియచేసింది. బిల్లును వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ షా నవాజ్ ఖాన్ శ్రీ సి. సుబ్రహ్మణ్యం తరఫున ప్రవేశపెట్టారు.

ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి కల కారణాలను వివరించే ప్రకటన ఆహారవస్తువులకు సంబంధించిన వేరాల వివరణ త్వరితగతిని, సామర్థ్యవంతంగా జరిగటానికి (వస్తుత వ్యవహారపద్ధతిని వెంటనే సవరించటం అవసరమని పేర్కొన్నది.

1964–65 సంవత్సరపు అదనపు పద్దుల విషయంలో రు 102.64 కోట్ల కేటాయింపుకు పిలిచే ఎప్రోప్రియేషన్ (6 వ నెంబరు) బిల్లును అర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి సభలో ప్రవేశపెట్టారు.

ఎటువంటి విచారణకైనా సిద్ధమే

శాసనసభలో ఆరోపణలకు బలరామిరెడ్డి జవాబు

హైదరాబాద్, డిశంబరు1: బియ్యంధరవరలనిర్ణయంలో తాము వర్తకులతో లాలూచీ పడ్డట్టు ప్రతిపక్షం వారు ఆరోపించారనీ, తాము న్యాయ సంబంధమైనగాని, మరే విచారణకుగాని సంసిద్ధమనీ వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి ఇవాళ శాసనసభలో ప్రతిపక్ష ఆరోపణలకు సమాధానంగా మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానంపై చర్చలో పాల్గొంటూ చెప్పారు.

అయితే విచారణ సంఘాన్ని వేయుచుండని శ్రీ వంక సత్యనారాయణ అనగా వేయిస్తామని వ్యవసాయమంత్రి అన్నారు.

వ్యవసాయమంత్రి ఇల్లాచెప్పారు: "ఆహార పరిస్థితి గూర్చి గౌరవసభ్యులు మాట్లాడారు. ఈ విషయంలో మనకు ఎంతశ్రేయస్సు ఉన్నది? వక్కి రాష్ట్రాల్లో ఎల్లా ఉంది? ధరలు ఎల్లా ఉన్నాయి, సరుకు ఎగుమతి నిషేధం ఉన్నదా? ఇవన్నీ అర్థం చేసుకొని విమర్శించాలి. గత రెండు మూడేళ్ల లెఖ్ఖలు చూడాలి. మనకు ఉత్పత్తి తగ్గిందిగనుక ఇతరత్రా పంపరాదని శ్రీ సుందరయ్య అన్నారు. 1960 లో మన ఉత్పత్తి 37,75,000 టన్నులు. 61 లో 36,00,000. 62 లో 44,43,000 టన్నులు. 63 లో 42 00,000 లు. 64 లో 45 లక్షల టన్నులని అంచనా.

శ్రీ నాగిరెడ్డి: అ. భా. వ్యవసాయ పరిస్థితి గూర్చి కేంద్రం ప్రకటించే అంకెలో ఇవి భిన్నంగా ఉన్నవి.

వ్యవసాయమంత్రి: ముందు ఒకసారి, తర్వాత వంట వచ్చాక మరోసారి అంకెలు వస్తాయి. అందువల్ల ఉత్పత్తి వచ్చాక మనరాష్ట్రి గణాంకశాఖ వ్యవసాయశాఖ డైరెక్టరు ఇచ్చిన అంకెలివి. వాటికి, వీటికి కొద్ది భిన్నము ఉండవచ్చు,మూడో పణాళికాంతానికి మన ఉత్పత్తి పెంచాలని అనుకున్నాం. అనగా 27 లక్షలు హెచ్చునమాట రెండో ప్రణాళికపై అసలు అంకెలు వచ్చేసరికి 4–5 ఏళ్లువట్టింది. 63–64 అంచ మొత్తం ఆహారధాన్యాలు 73 లక్షలు అందులో బియ్యం 44,84,000 టన్నులు.

శ్రీ నాగిరెడ్డి: శాఖకు అంకెలుమారుతూ ఉన్నట్లున్నది.

వ్యవసాయమంత్రి ఇల్లాచెప్పారు: "ఆహార పరిస్థితి గూర్చి గౌరవసభ్యులు మాట్లాడారు. ఈ విషయంలో మనకు ఎంతశ్రేయస్సు ఉన్నది? వక్కి రాష్ట్రాల్లో ఎల్లా ఉంది? ధరలు ఎల్లా ఉన్నాయి, సరుకు ఎగుమతి నిషేధం ఉన్నదా? ఇవన్నీ అర్థం చేసుకొని విమర్శించాలి. గత రెండు మూడేళ్ల లెఖ్ఖలు చూడాలి. మనకు ఉత్పత్తి తగ్గిందిగనుక ఇతరత్రా పంపరాదని శ్రీ సుందరయ్య అన్నారు. 1960 లో మన ఉత్పత్తి 37,75,000 టన్నులు. 61 లో 36,00,000. 62 లో 44,43,000 టన్నులు. 63 లో 42 00,000 లు. 64 లో 45 లక్షల టన్నులని అంచనా.

శ్రీ నాగిరెడ్డి: అ. భా. వ్యవసాయ పరిస్థితి గూర్చి కేంద్రం ప్రకటించే అంకెలో ఇవి భిన్నంగా ఉన్నవి.

వ్యవసాయమంత్రి: ముందు ఒకసారి, తర్వాత వంట వచ్చాక మరోసారి అంకెలు వస్తాయి. అందువల్ల ఉత్పత్తి వచ్చాక మనరాష్ట్రి గణాంకశాఖ వ్యవసాయశాఖ డైరెక్టరు ఇచ్చిన అంకెలివి. వాటికి, వీటికి కొద్ది భిన్నము ఉండవచ్చు,మూడో పణాళికాంతానికి మన ఉత్పత్తి పెంచాలని అనుకున్నాం. అనగా 27 లక్షలు హెచ్చునమాట రెండో ప్రణాళికపై అసలు అంకెలు వచ్చేసరికి 4–5 ఏళ్లువట్టింది. 63–64 అంచ మొత్తం ఆహారధాన్యాలు 73 లక్షలు అందులో బియ్యం 44,84,000 టన్నులు.

శ్రీ నాగిరెడ్డి: శాఖకు అంకెలుమారుతూ ఉన్నట్లున్నది.

వ్యవసాయమంత్రి: లక్షలు తేడారాదు. దేశంలో ప్రతిమనిషికి 17 పౌన్సులు ఇస్తే 4 కోట్లు మన జనాభా ఉన్నదని బయటకు పంపనీలేదని అన్నారు. మన జనభా 3 కోట్ల 59 వేలు. 64 కు 370½ లక్షలదాకా అవుతుందని అనుకున్నాం. గణాంకశాఖవారి పర్యేక్షకరం మనవారికి తలసరి 16.5 ఔన్సులని లేలింది. మనకు ఆప్రకారం 63లక్షలటన్నులు కావాలి. విత్తనాలకు అట్టా 33 వేలు టన్నులు పడుతుందా.

65 వేల టన్నులు కావాలి. 18ఔన్సులను కన్నా 67 లక్షల టన్నులు అవుతుంది. 1964 అంచనప్రకారం 75 లక్షల 37 వేల టన్నులు మనకు లభిస్తాయి. మన అంచెనాలకుమించి గత అయిదేళ్లుగా 3–4 లక్షల టన్నులు హెచ్చుగానే వస్తోంది. మనకు కావలసింది 67 లక్షల టన్నులే. ఇంకా గోధుమ వస్తోంది. కేంద్రప్రభుత్వం నిండి మరల కోసం లక్షటన్నులు ఇస్తారు, నష్టాలు మనకు చావుగనుక దిగుమతి చేసుకుంటున్నాం.5–6 లక్షలు మిగులు ఉంటవి. 7 లక్షలు వంసడంలో ఇబ్బందిలేదు.

ఇక ధరల నిర్ణయంలో తప్పు నిమిడుంది. ఏమిచేసిందీ అర్థంచేసుకొని ఏమర్శించాలి. 63 లో అక్కుళ్లుమర పట్టినని 60 రూ.లు బస్తా ఉన్నవి.

అది 63 జనవరి ఫిబ్రవరిలో 54 ఉంది. కొంచెం కొరతఉన్న మాసాల్లో 5–6 రూ.లు పెరిగింది. 64 మొదట్లోనే 60 రూ.లతో ఆరంభించారు, అది బహిరంగ మార్కెటులో అమ్మేది. పత్రికల్లో చూచుకోవచ్చు. జూన్–జూలైలో 65 ఉంది.

శ్రీ విశ్వేశ్వరరావు: కలెక్టర్లు 58 రూ.లు టోకుధర, 60 చిల్లరధర పెట్టారు గదా?

వ్యవసాయమంత్రి: ధరవరల నిర్ణయంలో కేంద్రాన్ని మనం సంప్రదించారి. వారు అన్నీ ఆలోచించి ఒకరేటు పెట్టుకుందామన్నారు. అందువల్ల మనకున్న అధికారాల ననుసరించి కేంద్ర ప్రమేయంలేకుండా వ్యాపారస్థులతో మాట్లాడి కలెక్టరు ధర నిర్ణయించవచ్చు. వారు 60 పై నిర్ణయించారు. వ్యాపారస్థులు 64–65 దాకా పెంచారు. ప్రాసిక్యూషన్లు పెట్టాము. పశ్చిమ గోదావరిజిల్లాలో ప్రాతినిధ్యవోదాగల వారితో ధరల నిర్ణయం జరగలేదు. కోర్టులో కొట్టేశారు. ఆకళ అవతల చెబుతా. అబద్ధానికి కిందిశాఖ. నిర్ణయించిన ధర అమలు గాకపోతే మేము ఏమీచెయ్యలేకపోతాం అదినామమాత్రమే అయినది. జూన్–జూలైలో ముఖ్య మంత్రులసభ జరిగినది. ధర నిర్ణయించడానికి కేంద్రం ఒప్పుకున్నారు. 30–7–64 తేదీన 58 రూ. లకు తగ్గకుండా 65 కు మించకుండా ధర నిర్ణయించమన్నారు. 60 రూపాయలు కలెక్టర్లు పెడితే 64 మంత్రి ఇప్పించాలని అన్నారు. కలెక్టర్ల ధరకు వర్తకులు కట్టుబడలేదు.

శ్రీ తెన్నేటి: కలెక్టర్లు ప్రభుత్వానికి తెలియకుండా చేశారా?

మంత్రి: కలెక్టర్లకు వ్రాశాం. వ్యాపారస్థులతో సంప్రదించి నిర్ణయించమన్నాం. 58 టోకుధర 60 చిల్లర ధర పెట్టారు. 60–62 అని మరొక కలెక్టర్ వ్రాశారు. నిర్ణయించిన వార్తను పాటించలేదు.

శ్రీ పిల్లలమర్రి: కలెక్టర్లు తగ్గించ ఒప్పుకున్నారు గదా?

మంత్రి: వాళ్ళు తక్కువధరకు అమ్ముతామన్న ధరపెంచాలని శాఖ వారు నట్టేందా?

రైతుకు న్యాయమైన ధర ఇమ్మని కేంద్రానికి చెప్పాను. ధాన్యంధరలు పెంచి మూశారు. 42–42.50 ఉన్నది. 41 రూ 41 క్వింటాల్ అనుకున్నాం. 64 టోకుధర 65 చిల్లరధర అన్నాం. ఈ ధర నిర్ణయంలో 100 క్వింటాల్స్ కొనుకున్నాం. 4100 రూ. లు అయింది. అమ్మకాలకన్నా, మరకిరాయి, అన్నీ కలసి 4410 అయింది. 100 బస్తాలకు 67 బస్తాలు పూర్తి బియ్యం దిగుబడి అవుతుంది. 63.33 వచ్చింది. అందువల్ల 64 టోకు ధర పెట్టాం. ఇదేమి అన్యాయం అయింది.

శ్రీ నాగిరెడ్డి: ఇది మిల్లునాళ్లు ఇచ్చిన లెఖ్ఖలా?

మంత్రి: 10 మిల్లుల లెఖ్ఖలుతీసుకున్నాం, కావాలంటే మళ్లీ లెఖ్ఖలుపట్టిద్దాం. కొత్త ధాన్యం 40 ఇవ్వవచ్చు. కార్పొరేషను ఒకటి పెడుతున్నారు. జనవరి వస్తుంది. కనీసధర నిర్ణయిస్తాం. ఆ ధరకు తగ్గినే ప్రభుత్వమే సహకార సంఘాలద్వారా కొంటుంది. రైతులు ఆందోళనపడ నవసరంలేదు.

"హైదరాబాదులో సిండికేట్లు పెట్టామన్నారు. వాళ్లలో నేను లాలూచీపడ్డట్లు, లాలూచీపడ్డ నేను డబ్బుసంపాదించినట్లు న్యాయ విచారణలోబుజువు అయితే నేను రాజీనామా నివ్వ సిద్ధంగా ఉన్నాను. వారు విచారణగావ్వండి. మరేదీగానివ్వండి(ప్రభుత్వ పక్ష హర్షధ్వానాలు),

శ్రీ పిల్లలమర్రి: బలరామ రెడ్డిగారి కాలంలో వచ్చాయిగనుక బలరామిరెడ్డి సిండికేట్లు అన్నారు.

మంత్రి: పదిమంది వర్తకులనుపెట్టి వారి కోసం నేను ఈ సిండికేటు పెట్టమనలేదు రాదు. మార్కెటింగ్ ఫెడరేషనువారిని చెయ్యమనిచెపితే వారు 60లక్షలుఅవ్వాలిస్తే 20 వేలు సేకరించి మావల్లకాదన్నారు.రిజిస్ట్రారుతోను మాట్లాడాను. ఇది అవ్యాయంగాదా ఒప్పుకోండిఅంటే ఒప్పుకోలేదు.

శ్రీ నాగిరెడ్డి: కారణం ఏమి?

ముఖ్యమంత్రి: ఓటికట్టండి.

వ్యవసాయమంత్రి: చెబుతా. అన్నీ చెబుతా.

అంతటితో సభ రేపు ఉదయం 8–30 గంటలకు వాయిదాపడినది.

నేపాల్‌తో సంబంధాలు

సన్నిహితం చేసుకోవాలని ఇండోనీషియా తహతహ

న్యూఢిల్లీ, డిశంబర్ 2: నేపాల్‌తో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకొనడం కోసం ఇండోనీషియా ఎక్కువగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలియవస్తున్నది.

ఇందుకుగాను నేపాల్‌లో రాయబారి కార్యాలయాన్ని నెలకొల్పడం, రాయబారిని నియమించడం మొదలైన పనులు చేయడానికి జకార్తా చర్యలు తీసుకుంటున్నది.

ఇప్పుడు భారతదేశంలో ఇండోనీషియా రాయబారిగా వుంటున్నవారే, నేపాల్‌లోకూడా జకార్తా రాయబారిగా వ్యవహరిస్తున్నారు.

అంతేగాక కలకత్తాలోవున్న ఇండోనీషియా కాన్సులేట్‌ను మూసివేసి, అందులో పని చేస్తున్నవారిని, ఖట్మాండుకు పంపాలనిగూడా జకార్తా యోచిస్తున్నదట.

భారతదేశానికి ఇరుగు పొరుగునవున్న పాకిస్తాన్, బర్మా, నేపాల్, చైనాలతో సాన్నిహిత్యంకోసం ఇండోనీషియా ప్రత్యేకంగా పనిచేస్తున్నది.

కాంగోలో భారతీయులు

రక్షణపట్ల షోంబే ప్రభుత్వం అసామర్థ్యం

న్యూఢిల్లీ, డిశం 1: కాంగోలో వుంటున్న భారతీయులను రక్షించే విషయంలో ఎటువంటి పూచీని తాము ఇవ్వలేమని కాంగో ప్రభుత్వం తెల్పినట్లు విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీదినేశ్ సింగ్ నేడు రాజ్యసభకు తెలియచేశారు.

కాంగోలో భారతీయుల స్థితినిగూర్చి, నైరోబీలో భారతవ్యతిరేక ప్రదర్శనలు గురించి రాజ్యసభలో నేడు పాదధానతీర్మానాలు వచ్చాయి. వాటికి సమాధానంఇస్తూ కెన్యాతో భారతదేశం సంబంధాలు చాలా బాగా వున్నాయని శ్రీ సింగ్ వివరించేశారు. కాంగోలో బెల్జియం సేనలు దిగడం విషయమై భారత ప్రభుత్వం గట్టిపైఖరి అవలంబించలేకపోయిందన్న వాదాన్ని ఆయన ఖండించారు. ఈ విషయంపై భారతప్రభుత్వం తన ఆందోళనను వ్యక్తంచేస్తూ స్పష్టమైన ప్రకటనను చేసివున్నదని శ్రీ సింగ్ వివరించేశారు.

బ్యాంక్ ఆఫ్ చైనా

రాజ్యసభలో చిక్కు ప్రశ్నలు

న్యూఢిల్లీ, డిశంబరు 2: నేడు రాజ్యసభలో చైనాబ్యాంకు వ్యవహారాన్ని గురించి ఆర్థికశాఖలో మంత్రి శ్రీ టి. ఆర్. భగత్ సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ బ్యాంకు "విక్విడేట్" చేయబడినదని, అయితే పనిచేసిన రోజుల్లో ఆ బ్యాంకు బ్యాంకింగు ఆచారాలకు నిబంధనకు పూర్తిగా అంటిపెట్టుకని పనిచేసిన జాడ కన్పించదని ఆయన తెలియచేశారు.

శ్రీ లోకనాథ్ మిశ్రా ఒక ప్రశ్నవేస్తూ పశ్చిమబెంగాల్ శాసనసభలో ఈ బ్యాంకుతో సంబంధించి చేయబడిన ఆరోపణలను గూర్చి ప్రస్తావించారు. ఈ బ్యాంకునుంచి కొందరు కమ్యూనిస్టులకు ఏటా కొన్నిలక్షల రూపాయలచొప్పున ముడుతూవుండేదని ఆ శాసనసభలో జరిగిన ఆరోపణలను మంత్రిగారు కాదంటారా అని అడిగారు.

శ్రీ భగత్: నాకు అంతా తెలుసు. అయితే ఆ సమాచారాన్ని బయటపెట్టటం క్షేమంకాదు.

బ్యాంకు ఆఫ్ చైనానుంచి కొంతమంది కమ్యూనిస్టులు డబ్బును పొందుతూవచ్చారని బయటపెట్టడం క్షేమంకాదంటారా? అని శ్రీ మిశ్రా అడిగారు.

అప్పుడు ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి కల్పించుకొని, ప్రజాక్షేమదృష్ట్యా ఈ వ్యవహారంలో ఎటువంటి సమాచారాన్నిగాని ఆందజేసేస్థితిలో ప్రభుత్వంలేదు అని వివరించేశారు.

TATA-FISON

PESTICIDES

టాటా- ఫైసన్

క్రిమి సంహారిణులు

కీడ క్రిముల నివారణ కొరకు

గైయిగి 1250

ప్రత్తి పేను బంక, పచ్చ నల్లి, ఆకు ముడత,
కొబ్బరి నల్ల మట్టి పురుగు,
ద్రాక్ష ఆకు ముడత, బెల్ల పురుగు

డిస్ట్రిబ్యూటర్లు:

RALLIS INDIA LIMITED

రాలీస్ ఇండియా లిమిటెడ్

ఫెర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్ డివిజన్

జమ్మాలమడుగు లివర్‌క్యూర్

పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు

నలహాలు యిచ్చుటకు నెలవారి మకాములు

స్థలము	తేదీ	వేళలు	అడ్రసు
నెల్లూరు	6	ఉ. 9 నుండి 12 సా. 3 నుండి 5	అజంత హోటల్, ట్రంక్ రోడ్.
తెనాలి	12	ఉ. 9 నుండి 12	కన్యకాపరమేశ్వరి సత్రం.
చీరాల	13	—డిటో—	రాజ్ మహల్ లాడ్జి, రైల్వే స్టేషన్ దగ్గర
గుంటూరు	14	—డిటో—	మెట్రిడి మెడికల్ స్టోర్సు, కొత్తపేట.
విజయవాడ	15	ఉ. 9 నుండి 12 సా. 3 నుండి 5	మోడరన్ లేప్, లాడ్జింగ్ పెన్షన్, గాంధినగర్.
రాజమండ్రి	16	ఉ. 9 నుండి 12 సా. 3 నుండి 5	మెస్సర్స్ ఈశ్వరదాస్ & కంపెనీ, ఇన్నీస్‌పేట
చిత్తూరు	30	ఉ. 9 నుండి 12	ఓరియంటల్ లాడ్జి, మైరోడ్.
తిరుపతి	30	సా. 3 నుండి 5	డాక్టర్ ఆర్. గోపీనాథ్, 28, గంగుండ్రా సుంటపం వీధి.
ఖరగ్‌పూర్	4	ఉ. 9 నుండి 11 సా. 3 నుండి 5	మెస్సర్స్ యునైటెడ్ మెడికల్ స్టోర్స్, ఎస్.టి.ఇ. 155, రైల్వేమార్కెట్
జమ్‌షెడ్‌పూర్	15	ఉ. 9 నుండి 11 సా. 3 నుండి 5	మెస్సర్స్ సిటీ కెమిస్ట్స్, సాక్.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు,

"మహేంద్ర నివాస్"

లేబర్ వెల్‌ఫేర్ సెంటర్ సమీపము

వివేక్ నగర్, ముషీరాబాద్ పి. ఓ.

చిక్కడపల్లి, హైదరాబాద్-20 (ఎ.పి.)

మాస్కోలో బ్రిటిష్ రాయబారి కార్యాలయం వెలుపల ప్రదర్శకులచే ధ్వంసంచేయబడివున్న తమ కారును అమెరికన్ పత్రికావిలేఖరి శ్రీ హెన్రీ టానర్, ఆయన డేనిష్ భార్య శ్రీమతి పెగ్గీ, చూస్తున్నారు. ఆమె డేనిష్ కార్యాలయంలో పనిచేస్తున్నది. కాంగోలో బెల్జియం, అమెరికన్ జోక్యం నిరసిస్తూ ఈ ప్రదర్శన జరిగింది.

ఉస్మానియా ఆస్పత్రిలో వైద్యుల అలక్ష్యం

వెంకటలక్ష్మమ్మ మృతిపై చర్చకు పరిషత్తులో సభ్యుల అభ్యర్థన

హైదరాబాద్, డిసెంబరు 1: ఉస్మానియా ఆసుపత్రిలో ఈ జూలై 31 వ తేదీన వైద్యుల అలక్ష్యంవల్ల వెంకటలక్ష్మమ్మ అనే ఆమె మృతిచెందిన విషయమై వైద్యశాఖామంత్రి ఇచ్చిన సమాధానం తృప్తికరంగా లేనందున అరగంట చర్చకు అవకాశం ఇవ్వాలని శ్రీ సింగరాజు రామకృష్ణయ్య విధానపరిషత్తులో చేసిన సూచన ప్రాతపూర్వకంగా ఇస్తే ఆలోచిస్తామని పరిషత్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య చెప్పారు.

1964 జూలై 31 వ తేదీరాత్రి హైదరాబాద్‌ఉస్మానియా ఆసుపత్రిలోవెంకటలక్ష్మమ్మ అనే ఆమె మరణించిన తేదీని, వైద్యశాఖాధికారులు ఈ విషయమై దర్యాప్తు చేశారనీ, వైద్యులు సిబ్బంది అజాగ్రత్తవల్ల, లేదా అలక్ష్యంవల్ల అది జరగలేదని అసమర్థమైన చికిత్స అంతా జరిగినదని వైద్యశాఖామంత్రి శ్రీ శివరామప్రసాద్ వి. పి. రావువారికి సమాధానంగా చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలరక్షణకు ఉన్నాయా భక్షణకు ఉన్నాయా ఆ రోగిని సరిగా చూడలేదని వారి బంధువులంతా చెబుతున్నారని శ్రీ రావువారుయులు అడుగగా ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజల రక్షణక


ఇంకా ఎన్నో ఉత్తేజకరమైన చిత్రాలు త్వరలో రాబోతున్నాయి
ఇంకా ఎన్నో ఉత్తేజకరమైన చిత్రాలు త్వరలో రాబోతున్నాయి
త్వరలో రాబోతున్నాయి
త్వరలో రాబోతున్నాయి